
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కాకినాడ
జిల్లా వార్తలు
శనివారం 12 ఏప్రిల్ 2025 | 5





ఓడినా.. గెలవొచ్చు!

కలల సాకారం కోసం పరుగులు తీసే ప్రతి క్షణం జీవితంలో ఓ ప్రయత్నం మాత్రమే. ఉత్తీర్ణులు కాకపోయినా.. మార్కులు తక్కువ వచ్చినా కుంగిపోవాల్సిన పనిలేదు.. తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరమూ లేదు.. ఒక్కసారి మన ముందు తరాన్ని తలచుకోవాలి.. వాళ్లు ఎక్కడ గెలిచారు.. ఓడినా ఒక్కో మెట్టు ఎలా ఎక్కారో అవగాహన చేసుకోవాలి.. ఒత్తిడిని ఒడిసి పట్టుకొని లక్ష్యాన్ని చేరడానికి పరిశ్రమించాలి. ఒక పరీక్ష తప్పితేనో.. ఓ ప్రయత్నం విఫలమైతేనో జీవితం ఆగిపోయినట్టు కాదు! ప్రయత్నించాలి.. ఒక్కో మెట్టు ఎక్కాలి.. అంతే కానీ.. ఓ పరీక్ష తప్పితే.. ఎన్నో ఆశలు పెట్టుకొన్న పెద్దోళ్లను బతికున్నంత కాలం నరకం అనుభవించేలా చేయడం తగదు.. తల్లిదండ్రులకు జీవితాంతం శోకాన్ని మిగల్చడం సరికాదు.. ఇంటర్మీడియట్ అంటే ఎదుగుతున్న వయసు. ఇలాంటప్పుడే ఆటుపోట్లను తట్టుకొనే సామర్థ్యాన్ని కూడగట్టుకోవాలి. అయినా.. ఉందిగా మే నెల.. మార్పుపైన! వాయిదా పద్ధతుంది దేనికైనా! శనివారం ఇంటర్మీయట్ వార్షిక పరీక్షల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ సందర్భంగా అందరికీ ఆంధ్రజ్యోతి విజయోస్తు!.



6

కనుల నిండుగా.. స్వామిని చూడగా!

వాడపల్లి వెంకన్న తెప్పోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. పుష్కరిణిలో తెప్పపై స్వామి అమ్మవార్లు భక్తులకు ప్రత్యేక దర్శనమిచ్చారు.. ఆపద మొక్కులవాడా వాడపల్లి వెంకన్నా అంటూ భక్తజనం కీర్తించారు.. స్వామిని కన్నులారా చూసి తరించారు. ఆ దృశ్యాలివి..



6

బిల్లుకు దారేది!



(కాకినాడ - ఆంధ్రజ్యోతి)

- బిల్లు.. చెల్లింపు నిల్
- ఉమ్మడి జిల్లాలో రూ.400 కోట్లు
- భారీగా ఆర్‌అండ్‌బీ బకాయిలు
- అమలాపురం రూ.150 కోట్లు
- రాజమండ్రి డివిజన్ రూ.30 కోట్లు
- ప్రభుత్వ బాకీలు రూ.90 కోట్లే
- అత్యధిక బాకీలు వైసీపీలోనివే
- ఇటీవల రూ.290 కోట్లు చెల్లింపు
- పాత బాకీలు ఆపండి
- ప్రభుత్వం తాజా నిర్ణయం
- కాంట్రాక్టర్ల గగ్గోలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఆర్‌అండ్‌బీ రహదారుల బిల్లుల బాకీలు భారీగా పేరుకుపోయాయి. పూడ్చిన గుంతలు, ఇతర మరమ్మతులకు బిల్లులు ఆగిపోవడంతో కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రహదారులకు సంబంధించి గుంతలు పూడ్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో సంక్రాంతి వరకు ఉమ్మడి జిల్లాలో దాదాపుగా ఈ పనులన్నీ పూర్తిచేశారు. ఉమ్మడి జిల్లాలో రహదారుల బిల్లుల బాకీలు రూ.400కోట్లకుపైగానే పేరుకుపోయాయి. ఇందులో ప్రస్తుత ప్రభుత్వ హయాంలో గుంతలు పూడ్చిన పనులకు సంబంధించిన బిల్లులు రూ.90 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికలు దగ్గరపడ్డ సమయంలో హడావుడిగా రహదారుల మురమ్మతులు చేపట్టారు. కానీ బిల్లులను మాత్రం జగన్ నిలిపివేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారేసమయానికి ఉమ్మడి జిల్లాలో ఆర్‌అండ్‌బీ బాకీలు రూ.600కోట్ల వరకు ఉన్నాయి. అయితే కాంట్రాక్టర్ల ఆవేదన విన్న సీఎం చంద్రబాబు పాతబాకీల్లో రూ.290 కోట్లు వరకు విడుదలయ్యేలా ఆదేశాలు జారీ చేశారు. ఇవిపోను తాజా పనులతో కలిపి మొత్తం బాకీలు రూ.400 కోట్ల వరకు ఉన్నాయి. అయితే నిధుల కొరతతో గతేడాది వరకు పేరుకుపోయిన బిల్లుల బాకీలు ఇకపై చెల్లించకూడదని సర్కారు తాజాగా నిర్ణయం తీసుకోవడంతో కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు.

అప్పుడలా వదిలేశారు...


ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆర్‌అండ్‌బీ రోడ్లు నిర్మించిన కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. గత ప్రభుత్వంలో బిల్లులు రాక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న పరిస్థితులు నెలకొనగా, ప్రభుత్వం మారడంతో కొంత ఒడ్డునపడ్డామని భావిస్తోన్న కాంట్రాక్టర్లు సర్కారు తాజా నిర్ణయంతో తలపట్టుకుంటున్నారు. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడికక్కడ రహదారులను గాలికొదిలేశారు. ప్రజలు,పార్టీలు ఆందోళనలు చేసినా అప్పట్లో జగన్ సర్కారు చెవికెక్కించుకోలేదు. అయితే గతేడాది అసెంబ్లీ ఎన్నికలు జరగడంతో ఓట్ల కోసం అప్పటిక ప్పుడు వైసీపీ ప్రభుత్వం కొన్ని కీలక రహదా రులకు మరమ్మతులు చేపట్టింది. టెండర్లు పిలిచి పనులు చేయించింది. ఎన్నికల ఏడాది కావడంతో చేసిన పనులకు బిల్లులు వస్తాయనే ఆశతో చాలా మంది కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు చేశారు. తీరా జగన్ ప్రభుత్వం బాకీలు చెల్లించకుండా చేతులెత్తేసింది.ఈలోపు ఎన్నికలు రావడంతో వైసీపీ ఓడిపోయింది. దీంతో కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. అప్పట్లో చేసిన పనులకు సంబంధించి రూ.600 కోట్ల వరకు బిల్లులు పేరుకుపోయాయి. ఈలోపు ప్రభుత్వం మారడంతో కాంట్రాక్టర్లు అధికారుల చుట్టూ తిరిగారు. విషయం సీఎం చంద్రబాబుకు వివరించారు. కాంట్రాక్టర్ల పరిస్థితిని అర్థం చేసుకున్న సీఎం బాకీల్లో కొంత విడుదలకు అధికారులను ఆదేశించారు. దీంతో గతేడాది చివర్లో మొత్తం రూ.600 కోట్ల బాకీలకు గాను రూ.290 కోట్లను ప్రభుత్వం చెల్లించింది. దీంతో కొంత వరకు కాంట్రాక్టర్లు ఒడ్డున పడ్డారు.ప్రభుత్వం మారిన తర్వాత రహదారుల దుస్థితిపై సమీక్షించిన సీఎం చంద్రబాబు అనేక రహదారుల పరిస్థితి దయనీయంగా ఉండడం గుర్తించారు. ఎక్కడెక్కడ ఏయే రహదారులకు మరమ్మతులు, గుంతలు పూడ్చాలో నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. దీంతో జిల్లాలో గుర్తించిన రహదారుల గుంతలు పూడ్చే పనులు ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చేపట్టారు. ఇందుకు రూ.150 కోట్ల వరకు ఖర్చయింది. అయితే వీటికి చెల్లింపులు చేయగా ఇంకా రూ.90 కోట్ల వరకు బాకీలు పేరుకుపోయాయి. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో బిల్లుల చెల్లింపు కష్టంగా మారింది. ఉన్నంతవరకు ప్రభుత్వం అతికష్టంపై ఒక్కో బిల్లు చెల్లించుకువస్తున్నా ఆర్‌అండ్ బాకీలు క దలకపోవడంతో కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు.

గత పనులతో మనకేం సంబంధం

అత్యధికం అక్కడే..

మొత్తం పేరుకుపోయిన రూ.400 కోట్ల బాకీల్లో కాకినాడ ఆర్‌అండ్‌బీ డివిజన్‌కు సంబంధించి రూ.40 కోట్ల వరకు బిల్లులు పేరుకుపోయాయి. పెద్దాపురం ఆర్‌అండ్‌బీ డివిజన్ పరిధిలో రూ.35 కోట్లు, డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా(అమలాపురం డివిజన్)లో రూ.150 కోట్లు, రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ డివిజన్ పరిధిలో రూ.30 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రూ.20 కోట్లు, రాజానగరం-సామర్లకోట ఏడీబీ రోడ్డుకు సంబంధించి రూ.30 కోట్లు బకాయిలు ఉన్నాయి. అయితే ఇందులో సింహభాగం గత ప్రభుత్వ హయాంలోవే. మరోపక్క చంద్రబాబు సీఎం అయిన తర్వాత ఉమ్మడి జిల్లాలో అధ్వాన రహదారులపై చలించిపోయారు. యుద్ధ ప్రాతిపదికన వీటిని గుర్తించి గుంతలు పూడ్చేలా ఆదేశాలు జారీచేశారు. ఇందుకు రూ.150 కోట్లకు పైగానే ఖర్చయింది. వీటికి సంబంధించి కొంత చెల్లింపులు చేయగా ఇంకా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.90 కోట్ల వరకు బిల్లులు నిలిచిపోయాయి. అమలాపురం సర్కిల్ పరిధిలో రూ.38 కోట్లు, పెద్దాపురం రూ.12 కోట్లు, రాజమహేంద్రవరం రూ.16 కోట్లు, కాకినాడ ఆర్‌అండ్‌బీ డివిజన్‌లో రూ.24 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఇదిలాఉంటే సకాలంలో బిల్లులు రాకపోవడం ప్రస్తుతం కొత్తగా టెండర్లు పిలవడానికి సిద్ధంగా ఉన్న కొన్ని రహదారుల నిర్మాణంపై ప్రభావం చూపుతోంది. కొత్త పనులకు అధికారులు అంచనాలు సిద్ధం చేయగా, టెండర్లు పిలవడానికి పాలనాపరమైన ఆమోదం కూడా లభించింది. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో వీటిని పిలిస్తే కాంట్రాక్టర్లు ఆసక్తి చూపరని అధికారులు భావిస్తున్నారు. దీంతో కొత్త ప్రాజెక్టులు ముందుకు కదలడంలేదు. ఇదిలా ఉంటే కొత్తగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.64 కోట్లు నిధులు మంజూరు చేస్తూ పాలనాపరమైన ఆమోదం ఇచ్చింది. వీటికి త్వరలో టెండర్లు పిలవబోతున్నారు. అయితే గతంలో నిలిచిపోయిన బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు ఒత్తిడి చేస్తుండడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని అధికారులు చెబుతున్నారు. మరోపక్క గతేడాది వరకు నిలిచిపోయిన పెండింగ్ బిల్లులకు సంబంధించి సీఎఫ్ఎంఎస్‌లో లోడ్ చేసిన బిల్లులను సైతం వెనక్కు తీసుకుని చెల్లింపులు నిలిపివేయాలని తాజాగా ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో బాకీల పరిస్థితి ఏంటోనని అధికారులు, కాంట్రాక్టర్లు తలపట్టుకుంటున్నారు.

వేటకు విరామం



ఉప్పుటేరులో నిలుపుదల చేసిన ఫిషింగ్ బోట్లు

- 15 నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం
- గతేడాది పరిహారం ఇంకా అందని వైనం
- 25,419మంది మత్స్యకారులు అర్హులు

కాకినాడ సిటీ/కొత్తపల్లి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మత్స్య సంపద వృద్ధి, పరిరక్షణలో భాగంగా ప్రతిఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా సముద్ర జలాల్లో చేపలవేట నిషేధం అమలుకు రంగం సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్‌టీ నెంబర్ 129 జారీ చేసింది. దీనిప్రకారం ఈనెల 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులపాటు సముద్ర జలాల్లో యాంత్రిక పడవలు, మర పడవలు(మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు)తో ఏరకమైన చేపల వేట సాగించరాదు. దీనిపై రాష్ట్ర పశుసంవర్థక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్యశాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. వివిధ చేపలు, రొయ్యల జాతుల సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు, రొయ్యలను సంరక్షించడం, మత్స్య జాతుల సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం తద్వారా సముద్ర జలాల్లో మత్స్య సంపద సుస్థిరతను కాపాడడం ముఖ్య ఉద్దేశ్యంగా ప్రతిఏటా వేట నిషేధాన్ని అమలు చేస్తున్నారు. ఈ ఉత్తర్వుల దృష్ట్యా మెకనైజ్డ్, మోటరైజ్డ్ బోట్లు సముద్రంలో చేపల వేట నిషేధాన్ని పాటించాల్సి ఉంది.

జిల్లాలో 4089బోట్లు

కాకినాడ జిల్లాలో మెకనైజ్డ్‌బోట్లు 395, మోటరైజ్డ్‌బోట్లు 3,694ఉన్నాయి. కాకినాడ, ఉప్పాడ, తాళ్లరేవు, తొండంగి తీరప్రాంతంనుంచి మత్స్యకారులు బోట్లు ద్వారా సముద్ర జలాల్లో వేట సాగిస్తున్నారు. వీటిపై ఆధారపడి 25,419మంది మత్స్యకారులు జీవనోపాధి పొందుతు న్నారు. జిల్లాలో చేపలవేట నిషేధ పరిహారంగా ఒక్కొక్క రికీ రూ.10వేల చొప్పున 25,419మందికి రూ.25కోట్ల41లక్షల90వేలు అందజేయాల్సి ఉంది. గతేడాది పరిహారానికి అర్హులుగా గుర్తించిన మత్స్యకారులకు ఇంతవరకు పరిహారం అందలేదు. దీంతో ఏడాది కాలంగా పరిహారంకోసం ఎదురుతెన్నులు చూడక తప్పలేదు. ఈ నెలాఖరులోగా నిషేధ పరిహారం అందజేస్తారని సమాచారం. ఈ సమయంలో నిషేధ ఉత్తర్వులు ఉల్లంఘించి చేపల వేట సాగించే బోట్ల యజమానులు ఆంధ్రప్రదేశ్ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టం 1994సెక్షన్(4) ప్రకారం శిక్షార్హులు కానున్నారు. వేట సాగించే బోట్లను, వాటిలోని మత్స్య సంపదను స్వాధీనం చేసుకుని జరిమానా విధించనున్నారు. బోట్ల లైసెన్స్‌లను రద్దు చేయడంతో పాటు డీజిల్ ఆయిల్ సబ్సిడీ, ఇతరత్రా సబ్సిడీలను నిలుపుదల చేయనున్నారు. ఈ నిషేధ కాలాన్ని కచ్చితంగా అమలుచేసేందుకు మత్స్యశాఖ కోస్ట్‌గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, రెవెన్యూ యంత్రాంగంతో గస్తీ ఏర్పాటు చేసింది.

మహోన్నత వ్యక్తి జ్యోతిరావ్‌పూలే: కలెక్టర్



పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): దేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్‌పూలే అని జిల్లా కలెక్టర్‌షాన్‌మోహన్ అన్నారు. మహాత్మ జ్యోతిరావ్‌పూలే 199వ జయంతిని పురస్కరించుకుని కాకినాడ జీజీహెచ్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్,కాకినాడ ఎంపీ సానాసతీష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలేను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలన్నారు. ఎంపీ సానా సతీష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో రాష్ట్రప్రభుత్వం నడుస్తూ శుక్రవారం 513మంది లబ్ధిదారులకు వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు ఇచ్చిందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ మహిళలవిద్యకోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్‌ల ద్వారా 513మంది లబ్ధి దారులకు రూ.11.86కోట్ల చెక్కులను రుణాలుగా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, ఇతర డైరెక్టర్లు పాల్గొన్నారు.

పోలీస్ గ్రీవెన్స్ రద్దు

కాకినాడ క్రైం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికైన పోలీస్ గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు ఎస్పీ జి.బిందుమాధవ్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

వేసవికి.. ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కార్పొరేషన్(కాకినాడ), ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవులు సందర్భంగా విద్యార్థులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ మనోహర్ తెలిపారు. ఇండస్ట్రియల్ టూర్స్ పిక్నిక్ స్పాట్లకు వెళ్లేందుకు, దూర ప్రాంతాలైన హైదరాబాద్, బెంగళూరు, గోవా, ఊటీ, కొడైకెనాల్, వారు కోరుకున్న ఏదైనా ప్రదేశానికి వారు కోరుకున్న చోట నుంచి, కోరుకున్న రోజున స్పెషల్‌బస్సులు నడిపేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వివరాలకు ఆర్టీసీ మార్కెటింగ్‌సిబ్బంది 7382910869, 7382910778 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల

కాకినాడ రూరల్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది మార్చి 1 నుంచి 20 వరకూ నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను శనివారం ఉదయం 11గంటలకు ఇంటర్మీడియట్ విజయవాడ కార్యాలయంలోని విద్యాశాఖ ఉన్నతాధికారులు విడుదల చేయనున్నారు. ఒకేసారి ప్రథమ, ద్వితీయ సంవత్సర ఇంటర్ ఫలితాలను విడుదల చేయనున్నట్లు జిల్లా డీఐఈవో ఏసుబాబు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఇంటర్ ఫస్టియర్ జనరల్‌విభాగంలో 21,004మంది, ఒకేషనల్ విభాగంలో 1656మంది, సెకండియర్ జనరల్‌విభాగంలో 20,179మంది, ఒకేషనల్ విభాగంలో 1692మంది పరీక్షలు రాశారన్నారు.

కాకినాడ సెకండ్

- పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో కాకినాడ కార్పొరేషన్‌కు రెండో స్థానం
- ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్, ఖాళీ స్థలాల పన్ను వసూళ్లలో నాలుగో స్థానం
- 83.47శాతం వసూళ్లతో ఘనత



కాకినాడ(కార్పొరేషన్), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పన్నుల వసూళ్లలో మంచి పురోగతి సాధిస్తూ కాకినాడ నగరపాలక సంస్థ రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉంది. రాష్ట్రంలోని అన్ని పురపాలక సంఘాల జాబితాను ప్రభుత్వం విడుదల చేయగా అందులో కాకినాడ రెండోస్థానాన్ని దక్కించుకుంది. కాకినాడ కార్పొరేషన్ ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్, ఖాళీ స్థలాల పన్ను వసూళ్లలో కూడా రాష్ట్ర స్థాయిలో నాలుగోస్థానం దక్కించుకుంది.

కాకినాడ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 83,859 ఎసెస్‌మెంట్లకు గాను రూ.55.41కోట్లకు రూ.46.25కోట్ల వసూళ్లు సాధించి 83.47 శాతంతో రెండోస్థానంలో నిలిచింది. 2021-22 ఆర్థిక సంవత్సరం రూ.26.99కోట్లకు 70.41శాతం, 2022-23లో రూ.39.20కోట్లకి 82.15 శాతం, 2023-24లో రూ.37.55కోట్లకి 82.08శాతం ఇంటి పన్నులు వసూలు చేసి రాష్ట్రంలో ప్రత్యేకస్థానంలో నిలిచింది. పన్నులు చెల్లించేందుకుగాను ప్రజల్లో అవగాహన కల్పించడం, వసూళ్లకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో ఈ ఘనత సాధించినట్లు అధికారులు చెప్తున్నారు. ఈ మేరకు కమిషనర్ భావనను పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గురువారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు.



ప్రత్యేక దృష్టి వల్లే సాధ్యం

అభివృద్ధి పనులతోపాటు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించడంవల్లే ఈ ఘనత దక్కింది. పన్నుల వసూలు కోసం సిబ్బంది ఎక్కువ సమయం కేటాయించడం, ప్రజల్లో అవగాహన కలిగించడం, అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేయడంవల్ల పురోగతి సాధించాం. ప్రజల సహకారం కూడా ఎంతో ఉంది. చాలామంది అడగక ముందే విధిగా కార్యాలయానికి వచ్చి పన్నులు చెల్లిస్తున్నారు.

-భావన, కమిషనర్, నగరపాలక సంస్థ, కాకినాడ

రానున్న మూడునెలలు నీటి ఎద్దడి లేకుండా చర్యలు: కలెక్టర్

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రానున్న మూడు నెలలపాటు తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఆయన ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ, జడ్పీ, పాడా అధికారులతో వేసవి కార్యాచరణపై ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, పశువుల చెరువులను పూర్తిస్థాయిలో నింపాలన్నారు. కాల్వల ద్వారా ఇరిగేషన్ అవసరాలకు నీటి సరఫరాను ఈనెల 15 వరకు చేయాలన్నారు. కాలువల క్లోజర్ వరకు తాగునీటి అవసరాలకే నీరు సరఫరా చేయాలన్నారు. ఈ 20రోజుల కాలంలో అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, పశువుల చెరువులను గరిష్ఠ మట్టానికి నింపాలన్నారు. అన్ని తాగునీటి వనరులను తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలన్నారు. రూ.12.22లక్షలతో బోర్లు, పంపుల పునరుద్ధరణ, ఇతర మరమ్మతులకోసం ఖర్చు చేయాలన్నారు. ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్రవర్షిణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జి ఎస్ఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర ప్రణాళిక రూపకల్పన చేయాలి: కలెక్టర్

వ్యవసాయ అనుబంధశాఖలు, ఇతర సంబంధిత ప్రభుత్వ విభాగాల ఆదాయం పెంచేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ షాన్‌మోహన్ సూచించారు. కాకినాడ కలెక్టరేట్‌లో ఆయన వ్యవసాయ అనుబంధశాఖలు, సంబంధిత రైతులతో ఒక్క రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సుస్థిరతకు దోహదపడేలా ఆయా శాఖల పరిధిలో ఉపాధి యూనిట్ల స్థాపనకు ప్రణాళికలు సిద్ధంగా చేయాలన్నారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం ద్వారా ఖర్చు తగ్గడంతోపాటు దిగుబడి పెరుగుతుందన్నారు. జిల్లాలో ఉద్యానవన పంటల సాగుకు ప్రోత్సాహానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో మెట్ట ప్రాంతంలో రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం ద్వారా పండ్ల తోటకు తక్కువ నీటితో ఎక్కువ సాగు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పశువుల దాణా నిమిత్తం ప్రభుత్వ భూముల్లో పచ్చిగడ్డి పెంచాలన్నారు. సమావేశంలో జేడీఏ విజయ్‌కుమార్, పశుసంవర్థకశాఖ జేడీ వెంకటేశ్వరరావు, ఉద్యానవనశాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లిఖార్జునరావు, మైక్రో ఇరిగేషన్ పీడీ ప్రసాద్‌రావ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను ఏప్రిల్ 23, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆమదాలవలస	
735962000567	పోళల గీతా కుమారి
శాఖ పేరు: అనంతపురం- బళ్ళారి రోడ్	
460462000194	అద్బుకట్ల మహమ్మద్ ముక్తియార్
శాఖ పేరు: అనంతపురం- రామ్‌నగర్	
355162003683	జనగాని వెంకటరాముడు
శాఖ పేరు: అనపర్తి	
067762017325	దుర్గాప్రసాద్ రెడ్డి పాదాల
శాఖ పేరు: బెంధపూడి	
307162001531	[illegible] రాజు
శాఖ పేరు: భూపాల్ నగర్	
306762000340	వర్రే జయకృష్ణ
శాఖ పేరు: బొబ్బిలి	
395662002725	గొర్లె సతీష్
శాఖ పేరు: కడప	
067462011873	షేర్రం నారాయణ
శాఖ పేరు: డోన్	
794962000290	బోయ తూనే రామ్ గోపాల్
శాఖ పేరు: గూడూరు	
069262012176	బి కార్తీక్
శాఖ పేరు: గుంటూరు- పట్టాభిపురం	
722262000699	రాజ్‌కుమార్ యడవల్లి
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762004775	ప్రత్తిపాటి శివబాబు
179762006407	దాట్ల వీరభద్రరాజు
179762006409	దాట్ల వీరభద్రరాజు
179762006408	దాట్ల వీరభద్రరాజు
శాఖ పేరు: జాలకల్లు	
307462001241	నల్లగొర్ల రాములమ్మ
శాఖ పేరు: కదిరి	
395462004187	సయ్యద్ నౌషాద్
395462003791	నంగి నారాయణరెడ్డి
395462004331	జి షేక్ సుభాన్
శాఖ పేరు: కాకినాడ- సర్పవరం	
247762001771	మహరాజ్ కుమార్
శాఖ పేరు: కంభంపాడు	
307662000635	అనిల్ కుమార్ సోమరాజు
శాఖ పేరు: కందుకూరు	
069762019227	ఆత్మకూరి నరేంద్ర
069762021124	పోటూరి మధు
069762019803	అంధ్ర మాల్యాద్రి
069762022764	గద్దె సుభాషిణి
శాఖ పేరు: కనిగిరి	
069862017149	చెంబేటి ప్రతాప్
శాఖ పేరు: కర్నూలు	
027962019835	బి మధుసూదన్ నాయుడు
శాఖ పేరు: మాచర్ల- ఆంధ్రప్రదేశ్	

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
377062004219	కంభంపాటి సత్యనారాయణ
శాఖ పేరు: నాయుడుపేట	
069462012205	పులుగుల్ల వెంగయ్య
శాఖ పేరు: నందలూరు	
177562000810	నేరేపల సునీల్
శాఖ పేరు: నంద్యాల	
068862011561	గడిగోపుల శివరామయ్య
శాఖ పేరు: నరసన్నపేట	
751962000974	సుగ్గు సుధాకర్ రెడ్డి
751962000969	జమ్మన హేమకుమారి
శాఖ పేరు: పలాస	
069962011316	గుమ్మడి విజయ శ్రీ
069962011656	తమడ భాస్కరరావు
శాఖ పేరు: పిఠాపురం	
400862003469	అంబటి మంగి రెడ్డి
శాఖ పేరు: పోరంకి	
236862002116	తుమ్మల మురళి
శాఖ పేరు: పుల్లరేపేట	
204662000657	నల్లం నాగేశ్వరి
శాఖ పేరు: రాజమండ్రి-దన్వాయిపేట	
118562004904	బొక్కా చిన్న వెంకటరమణ
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362016139	మేడపాటి సత్య నారాయణ రెడ్డి
శాఖ పేరు: రమణక్కపేట	
406562001585	కొప్పిశెట్టి తాతారావు
శాఖ పేరు: రణస్థలం	
744062001081	ముంగం చిన్నారావు
శాఖ పేరు: రాయచోటి	
395762004282	నల్లమల శ్రీలక్ష్మి
శాఖ పేరు: రేపల్లె	
400162003852	చొప్పర మహిమ రాజు
400162004291	చొప్పర మహిమ రాజు
400162004299	[illegible]
శాఖ పేరు: శ్రీకాళహస్తి	
375862003587	వి సుజిత్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162006786	సుదేపల్లి శ్రీనివాసరావు
శాఖ పేరు: తిరుపతి	
630962040336	నలంజ అశోక్ కుమార్
శాఖ పేరు: తిరువూరు	
395962002101	దిరిసపు సత్య నారాయణ రెడ్డి
శాఖ పేరు: తుని	
197962013188	మల్లిడి దుర్గా భవాని

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: విజయవాడ- ఏలూరు రోడ్	
180362002505	రమేష్ కుమార్ ప్రజాపత్
180362002583	ఎం సోమశేఖర్ రావు
శాఖ పేరు: విజయవాడ- సత్యనారాయణపురం	
745362000689	భూలక్ష్మి గద్దం
శాఖ పేరు: వినుకొండ	
395062001454	భూక్యా విష్ణు నాయక్
శాఖ పేరు: విశాఖపట్నం- అచ్యుతాపురం	
421062001039	దబ్బె రవి కుమార్
శాఖ పేరు: విశాఖపట్నం- సుజాతనగర్	
428262000988	సురాడ రాజేష్
శాఖ పేరు: వొమ్మంగి	
307262002492	పట్నాల రాజ మణికంఠ
శాఖ పేరు: వుయ్యూరు - ఆంధ్రప్రదేశ్	
375962000815	షేక్ ఇబ్రహీం
శాఖ పేరు: యర్రగుంట్ల	
131062001350	గోపి శెట్టి చిన్న నాంచారయ్య
131062006776	దాసరి బాల నాగన్న
శాఖ పేరు: డోంబివాలి-శిల్ పాట	
340462002114	శ్రీకాంత్ బాబు వామనగుంట
శాఖ పేరు: హైదరాబాద్- బహదూర్ పురా	
736262000555	మహ్మద్ అబ్దుల్ రషీద్ సిద్దిఖీ
శాఖ పేరు: హైదరాబాద్-కూకట్‌పల్లి	
631262037377	పెటేటి వీర వెంకట బాపిరాజు
శాఖ పేరు: హైదరాబాద్-మాతృశ్రీ నగర్ కాలనీ	
468262000151	సాయిరెడ్డి చిట్టెపు
శాఖ పేరు: జనగాం	
070362016622	బుర్ర సిద్దులు
070362017515	వేముల సత్యనారాయణ రెడ్డి
శాఖ పేరు: మంథని	
260562000764	పాలెటి గోపి
శాఖ పేరు: నందిగ్రామ్	
223262002679	సూరా రాములు
శాఖ పేరు: నరసంపేట	
092162033300	నార్లెడ్ల రవీందర్
శాఖ పేరు: నవశేవా-Jnpt	
147962001401	పొన్నగంటి వీర వెంకట సురేంద్ర
శాఖ పేరు: పఠాన్‌కోట్- దల్హౌసీ రోడ్	
393062000254	మూడద్ద శివ కుమార్
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262006498	వీరబోయిన శ్రీనివాస్

తేది: 12.04.2025
ప్రదేశము: అనంతపురం, అన్నమయ్య, బాపట్ల, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, గుంటూరు, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, వై.యస్.ఆర్ కడప, కరీంనగర్, మేడార్, నరసంపేట, ప్రకాశం, వరంగల్, పశ్చిమ గోదావరి, హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఓడినా.. గెలవొచ్చు!

- ఆంధ్రజ్యోతి/ రాజమహేంద్రవరం/ పిఠాపురం

- నేడు ఇంటర్ పరీక్షల ఫలితాలు
- విద్యార్థుల్లో తీవ్ర ఉత్కంఠ
- ఒకేసారి ఫస్టియర్, సెకండియర్ రిజల్ట్స్
- అనుకున్న రీతిలో మార్కులు రాలేదని చింత వద్దు
- వెనువెంటనే మళ్లీ రాసేందుకు అవకాశం

ఇంటర్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. పరీక్షలు రాసిన నాటి నుంచి రిజల్ట్స్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు మరికొద్ది గంటల్లోనే ఫలితాలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తున్నాయి. ఈసారి వివిధ వెబ్‌సైట్‌లతోపాటు వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే అవకాశాన్ని కల్పించారు. ఒకప్పుడు పరీక్షల ఫలితాలు వస్తున్నాయంటే ఎంతో హడావుడి. ఫలితాలు ప్రకటించిన తర్వాత మరుసటి రోజు పేపర్ చూసి తమ నెంబరు ఉందో లేదో చూసుకునే వరకూ ఉత్కంఠే. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఫలితాలు ప్రకటించిన మరుక్షణం ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. ఇప్పటివరకూ ప్రభుత్వం నిర్దేశించిన వెబ్‌సైట్లు, పత్రికల ద్వారానే ఫలితాలు అందుబాటులో ఉండేవి. ఇప్పుడు పలు వెబ్‌సైట్లతో పాటు తాజాగా వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు.





నేటి ఉదయం 11 గంటలకు ఫలితాల వెల్లడి

తొలిసారి వాట్సప్‌లో కూడా..

ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలను శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేయనున్నది. ఫలితాలు https://resultsbie.ap.gov.in వెబ్‌సైట్‌తోపాటు పలు ప్రైవేటు వెబ్‌సైట్లల్లో అందుబాటులో ఉండనున్నాయి. ఆన్‌లైన్‌తోపాటు మన-మిత్ర వాట్సాప్ నెంబరు 95523 00009కు మెస్సేజీ పంపి ఫలితాలు తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. వాట్సాప్‌లో పై నెంబరుకు 'హాయ్' అని మెసేజ్ పంపాలి. రిప్లయ్‌లో వచ్చే ఆప్షన్లలో 'సెలక్ట్ సర్వీస్' ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. తర్వాత 'ఎడ్యుకేషన్ సర్వీసెస్' ఆప్షన్‌ను క్లిక్ చేయాలి. ఇంటర్ ఫలితాల డౌన్‌లోడ్ ఆప్షన్ కనబడుతుంది. ఫలితాల డౌన్‌లోడ్ ఆప్షన్ యాక్టివ్ అయ్యాక హాల్ టిక్కెట్ నెంబర్ ఎంటర్ అడుగుతుంది. వెంటనే మీ వాట్సాప్ నెంబరుకు ఫలితాలు వెల్లడి అవుతాయి. మార్కుల షార్ట్ మెమో పీడీఎఫ్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈసారి మరింత వేగంగా ఫలితాలు తెలుసుకునే అవకాశం ఏర్పడిందనే చెప్పారు. ఇక ఫలితాలు ప్రకటిస్తామని సమాచారం వచ్చిన దగ్గరనుంచి విద్యార్థుల్లో టెన్షన్ మొదలైంది. తమ ఫలితాలు ఎలా ఉంటాయోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అనుకున్న రీతిలో మార్కులు వస్తా యా, ఉత్తీర్ణ సాధిస్తామా అని ఆలోచనలతో సతమతమవుతున్నారు. ఉదయం 11 గంటలకు విద్యార్థులకు ఫలితాలు తెలియజెప్పేందుకు మీసేవా కేంద్రాలతోపాటు ఇంటర్నెట్ సెంటర్లు సిద్ధమయ్యాయి.

● కాసేపు ప్రశాంతంగా ఉండండి..

ఫలితాలు వెలువడే రోజున పిల్లల్లో తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉంటుంది. ఏవేవో ఆలోచనలతో సతమతమవుతూ ఉంటారు. ఏ పనిపైనా ధ్యాస ఉండదు. దృష్టి అంతా రిజల్ట్స్‌పైనే ఉంటుంది. నిజమే ఏడాది, రెండేళ్ల పడిన కష్టానికి కాగితంపై ఫలితం చూసుకునే రోజు. కానీ ఇదే జీవితంలో చివరి రోజు కాదు.. ఆ కాగితమే జీవితానికి పరమావధి కానేకాదని గుర్తెరగాలి. శక్తి వంచన లేకుండా ప్రయత్నించడమే మన వంతు.. ఫలితం అనేది మనం శాసించేది కాదని తెలుసుకోవాలి. ఫలితం అనుకున్నట్లు వస్తే హ్యాపీనే. కానీ కాస్త అటుఇటూ అయినా ఆలోచనలు మన అదుపులో ఉంటుకోవడమే జీవితంలో పాస్ కావడానికి నిజమైన ముడిసరుకు. పరీక్షలో పాస్ కాకపోతే ఆకాశం కూలిపోయి తక్షణమే మీద పడిపోదు. ఇంకా మెరుగైన సాధనకు ఉపకరిస్తుంది. సబ్జెక్టుపై పట్టు సాధించడానికి ఆ సమయాన్ని వినియోగించుకోవాలి. ఒకవేళ రకరకాల ఆలోచనలు మిమ్మల్ని చుట్టుముడితే వెంటనే ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నించాలి. యోగా, ధ్యానం, వ్యాయామం వంటివి చేయడం ద్వారా మానసిక శక్తిని పెంపొందించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. ఎవరో ఎద్దేవా చేస్తారని, మరెవరికో సమాధానం ఎలా చెప్పుకోవాలని.. ఇలాంటి ఆలోచనలను దగ్గరకు రానివ్వద్దు. ఈసారి మంచి ఫలితం సాధించడానికి దారులు వెతకండి, ప్రణాళిక వేసుకోండి. ఇవాళ గొప్ప వాళ్లందరూ ఒక రోజులో ఉన్నత స్థాయికి చేరలేదు. ఎన్నో ప్రయత్నాల ఫలితంగా గొప్ప వాళ్లయ్యారు. ఇంకా చెప్పాలంటే టెన్త్, ఇంటర్‌లలో ఫెయిల్ అయి తర్వాత దూసుకుపోయిన వారే ఎక్కువ. జీవితంలో ఓడిపోయామని అనుకోవడమే అసలు ఫెయిల్యూర్ అని గుర్తు పెట్టుకోండి.

● తల్లిదండ్రులూ సంయమనం



మా అమ్మాయి ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యిందని ఎవరో చెప్పే మాటకు సమాధానంగా మా అబ్బాయి ఫెయిలయ్యాడని చెప్పాల్సి రావడం ఏదో పెద్ద సమస్య నెత్తిన పెట్టినట్టు అనుకోవద్దు. పిల్లలను ఇంట్లో వాళ్లే దగ్గరకు తీసుకోకపోతే కుంగిపోతారు. వారి మానసికస్థితి తీవ్రమైన నిర్ణయాల వైపు మళ్లుతుంది. ముందుగా ఇంటినుంచే ధైర్యం చెప్పడం మొదలవ్వాలి. ఇప్పుడేమైంది... మళ్లీ ప్రయత్నం చేద్దాం.. ఈసారి కుమ్మేద్దాం.. ఇలా ఉత్సాహపరిచే మాటలు పిల్లలకు తల్లిదండ్రులు చెప్పాలి. అవసరమైతే అదేరోజు కాస్త బయటకు తీసుకెళ్లి వాతావరణాన్ని తేలిక చేసే పని చేయాలి. రిజల్ట్ వచ్చిన తర్వాత పిల్లల అనుపానువులను దగ్గరగా గమనిస్తూ ఉండాలి. సెల్‌ఫోన్లను పరిశీలిస్తూ ఉండాలి. ఏ మాత్రం అనుమానం కలిగినా ఓ స్నేహితుడి మాదిరిగా తండ్రి మారిపోవాలి. దగ్గరకు తీసుకొని జీవన గమనానికి భరోసానివ్వాలి. ఒకవేళ మరీ ఇబ్బందిగా ఉంటే కౌన్సెలింగ్ ఇప్పించాలి. చుట్టాలు కూడా ఏదో జరిగిపోయినట్లు పరామర్శించడం చేయకూడదు. గతంలో తన బిడ్డ ఇంటర్ ఫెయిల్ అయితే ఓ తండ్రి పెద్ద వేడుక చేసి మటన్‌తో భోజనాలు పెట్టారు. తన బిడ్డ ఇంటర్ పరీక్ష తప్పాడేగానీ జీవితాన్నికాదు.. అని సమాజానికి ఓ మేసేజ్ ఇవ్వడమే తన ఉద్దేశమని ఆ తండ్రి చెప్పారు. అందరినీ వేడుక చేయాలని చెప్పడం కాదుగానీ.. పిల్లల మనోధైర్యానికి తల్లిదండ్రులే భరోసా.

● నిపుణులూ అదే చెబుతున్నారు..

ఇంటర్ పరీక్షల్లో అనుకున్న రీతిలో ఫలితాలు రాలేదని విద్యార్థులు క్షణికావేశంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని విద్యావేత్తలు సూచిస్తున్నారు. అనుకున్న రీతిలో మార్కులు రాకపోయినంత మాత్రాన వారి ప్రతిభ ఎక్కడికి పోదని, భవిష్యత్తులో మరింత పట్టుదలతో మార్కులు సాధించాలని తెలిపారు. అదేవిధంగా పరీక్షల్లో ఫెయిలయితే ఇక జీవితం లేదనే భావన వద్దని, పరీక్షల్లో తప్పినా వెంటనే పరీక్షలు రాసే అవకాశం ఉందని వారు గుర్తుచేస్తున్నారు. అంతేతప్ప జీవి తం చాలిస్తే మన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంత బాధపడతారో ఆలోచించాలని వారు సూచిస్తున్నారు. ఫలితం విద్యార్థి జీవితంలో ఒక భాగమని, అదే జీవితం అనుకోవద్దని చెబుతున్నారు. ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకుంటే ఎక్కడ లోపం ఉందో తెలుసుకుని దానిని అధిగమించేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఏదైనా పరీక్ష తప్పితే వెంటనే ఆ తప్పును సరిదిద్దుకునే అవకాశాన్ని కల్పిస్తారు. లేదంటే ఇష్టమైన ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు పొంది జీవితంలో ఎదిగిన కథలెన్నో మన కళ్ల ముందే ఉంటాయి. ఒక్కసారి పరిశీలించండి.

పసిడి పైపైకి..



- మూడునెలల 10రోజుల్లో రూ.15వేలు పెరిగిన ధర
- 10గ్రాముల 22 క్యారెట్ ధర రూ. 85, 450

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

బంగారం ధర రికార్డుస్థాయిలో పెరిగిపోయింది. ఇప్పటివరకూ ఇంత ధరకు చేరడం ఇదే మొదటిసారి వ్యాపారులు, వినియోగదారులు చెబుతున్నారు. జనవరి 1నుంచి ఏప్రిల్ 11వతేదీకి అంటే 3నెలల 11రోజులకు ఏకంగా గ్రాము బంగారం ధర రూ.15000 పెరిగింది. బంగారం ధర జనవరి 1న 22క్యారెట్ 10 గ్రాములు రూ.71,150గా ఉండగా ఇప్పుడు ధర రూ.85,450కు చేరింది. ఇక 24 క్యారెట్ బంగారం ధర జనవరి 1న రూ.78వేలు ఉండగా ఇప్పుడు రూ.95,400 ఉంది.

లక్షకు చేరువలో..

ప్రస్తుతం శుభకార్యాల సీజన్ మొదలవుతోంది. ఈ నేపథ్యంలో పసిడి ధరలు పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఇంకో రూ.4,600 పెరిగితే 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.లక్షకు చేరుతుంది. ఈ పరిస్థితుల్లో బంగారం కొనాలా వద్దా అనే డైలామాలో వినియోగదారులు ఉన్నారు. పుత్తడి ధర కొద్దిరోజుల క్రితం కొంత పెరిగి మళ్లీ తగ్గింది. రెండురోజులుగా మళ్లీ పెరుగుతూ, శుక్రవారం నాటికి ఏకంగా రికార్డుస్థాయికి చేరింది. ఇక వెండి ధర గతనెలలో కిలో రూ.లక్ష దాటేసిన సంగతి తెలిసిందే. కానీ ఇటీవల మళ్లీ తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.95,500గా ఉంది. జనవరి 1న కిలో వెండి ధర రూ.88,400 మాత్రమే. ఈ పరిస్థితుల్లో వినియోగదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బంగారం పెట్టుబడి వస్తువుగా మారిపోవడంతో అందరికీ మక్కువ పెరిగింది. కానీ ధరలు వినియోగదారులను ఇబ్బంది పెడుతున్నాయి.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో

రెండు పంచాయతీల ఎంపిక



- ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక, గండేపల్లి మండలంలోని తాళ్లూరు పంచాయతీలకు ఏ-గ్రేడ్

ఆత్రేయపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో 2022-23 సంవత్సరానికి సంబంధించి దేశంలో గ్రామ పంచాయతీలు సాధించిన పురోగతి ఆధారంగా కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ సూచీలను విడుదల చేసింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో భాగంగా రాష్ట్రంలో నాలుగు పంచాయతీలు ఏ-గ్రేడ్ సాధించినట్లు ప్రకటించారు. ఇందులో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ఆత్రేయపురం మండలంలోని బొబ్బర్లంక, గండేపల్లి మండలంలోని తాళ్లూరు పంచాయతీలున్నాయి. 76.76మార్కులతో బొబ్బర్లంక గ్రామపంచాయతీ ఏ-గ్రేడ్ సాధించింది.

అభివృద్ధి పథంలో బొబ్బర్లంక



బొబ్బర్లంక గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు పాలకవర్గం పంచాయతీ సిబ్బంది అహర్నిశలు శ్రమించారు. గ్రామంలో ప్రజల అవసరాలను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశాం. కనీస అవసరాలైన తాగునీరు, వైద్యం, అపారిశుధ్య నిర్మూలనకు పాటుపడ్డాం. ఏ-గ్రేడ్ పంచాయతీగా ఎంపిక కావడం ఆనందదాయకం.

-నరాలశెట్టి సుబ్బలక్ష్మి, సర్పంచ్, బొబ్బర్లంక, ఆత్రేయపురం మండలం

వైభవంగా శ్రీవారి తెప్పోత్సవం

- ● హంసవాహనంలో విహరించిన స్వామి
- ● ఐదోరోజు వెంకన్న కల్యాణోత్సవాలు





స్వామివారిని గోదావరి వద్దకు ఊరేగింపుగా తీసుకువెళుతున్న దృశ్యం, గోదావరి నదిలో స్వామివారికి తెప్పోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఆత్రేయపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఐదోరోజు శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే మేలుకొల్పు, తీర్థపు బిందెతో గోదావరి జల సంగ్రహణ, నిత్యార్చన, నిత్యహోమాలు, దిగ్దేవత బలిహరణ, నీరాజన మంత్రపుష్పం, ద్రవిడ వేద పారాయణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఖండవిల్లి రాజేశ్వరవరప్రసాదాచార్యులు బ్రహ్మత్వంలో వేదపండితులు ఆలయ ప్రదక్షిణ, ప్రధానహోమాలు, దిగ్దేవత బలిహరణ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు పూజల అనంతరం పల్లకిలో మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల నడుమ గౌతమి గోదావరి నదీతీరానికి ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం స్వామివారి తెప్పోత్సవం, కన్నులపండువగా జరిపారు. వివిధ రకాల పుష్పాలు, విద్యుద్దీపాలతో అలంకరించిన హంస వాహనంలో స్వామివారు కొలువుదీరి పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా మిరుమిట్లుగొలిపే బాణసంచాకాల్పులు ఆకట్టుకున్నాయి. ఆలయ ఉపకమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు తెప్పోత్సవాన్ని తిలకించారు. గోదావరి ప్రాంతం భక్తజన గోవిందనామస్మరణతో మార్మోగింది. కొత్తపేట ఆర్డీవో శ్రీకర్, డీఎస్పీ సుంకర మురళీమోహన్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

బీఈడీ తరగతులు

సమర్థవంతంగా నిర్వహించాలి

● నన్నయ వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ



మూల్యాంకనం పరిశీలిస్తున్న వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): బీఈడీ తరగతులు సమర్థవంతంగా నిర్వహించాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ బీఈడీ అధ్యాపకులకు సూచించారు. నన్నయ విద్యాకళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రికార్డుల మూల్యాంకనంను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని 38 అనుబంధ విద్యాకళాశాలలకు చెందిన 2500 రికార్డులు మూల్యాంకనం ప్రక్రియ నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారని చెప్పారు. అన్ని విభాగాల కంటే విద్యావిభాగానికి ఎంతో ప్రత్యేకత, ప్రాధాన్యం ఉందన్నారు. భావితరాలకు గురువులుగా బీఈడీ విద్యార్థులు ఉంటారని, విద్యార్థులకు విద్యతోపాటు విలువలను నేర్పించి ఉత్తమంగాతీర్చిదిద్దాలన్నారు. మూల్యాంకనానికి సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విద్యాకళాశాల ప్రిన్సిపాల్ కె.సుబ్బారావు, అధ్యాపకులు ఆర్.సాంబశివరావు, ఎం.గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఫార్మాసిస్టుల

ఎన్ఐసీ వెబ్‌సైట్‌లో మెరిట్ లిస్ట్

జీజీహెచ్(కాకినాడ), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా నేషనల్ అర్బన్ హెల్త్‌మిషన్ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం స్వీకరించిన దరఖాస్తులకు సంబంధించి మెరిట్‌లిస్ట్‌ను ఎన్ఐసీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్ ప్రకారం ఫార్మాసిస్ట్ (3), పోస్ట్ డేటాఎంట్రీ ఆపరేటర్ (1), లాస్ట్ గ్రేడ్ సర్వీసెస్ ఎల్‌జీఎస్ (4)పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించామన్నారు. మెరిట్‌లిస్ట్‌ను శుక్రవారం ఎన్ఐసీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. అభ్యర్థులు తమ మెరిట్‌లిస్ట్‌ను-http://eastgodavari.ap.gov.in,http://kakinada.ap.gov.in,http://konaseema.ap.gov.in వెబ్‌సైట్‌లో చూసుకోవాలని ఆయన కోరారు.

అరబిందో ఫార్మా కంపెనీలో

పూల్ క్యాంపస్ డ్రైవ్

● 200 మంది హాజరు



వీసీ సీఎస్ఆర్కే ప్రసాద్‌ను కలిసిన అరబిందో ఫార్మా ప్రతినిధులు

జేఎన్టీయూకే, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): వర్శిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో ఐఐపీటీ డైరెక్టరేట్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో బీ.ఫార్మసీ, ఎం.ఫార్మసీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఐటీఐ, డిప్లమో పూర్తిచేసిన, ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌లోని అరబిందో ఫార్మా కంపెనీ శుక్రవారం పూల్ క్యాంపస్ డ్రైవ్‌ను నిర్వహించింది. ముందుగా కంపెనీ ప్రతినిధులు ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్‌ను, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాధ్‌ను కలిసి కంపెనీ కార్యకలాపాలను వివరించారు. పూల్ క్యాంపస్ డ్రైవ్‌లో భాగంగా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని అరబిందో ఫార్మా కంపెనీ ఫౌండేషన్ స్కిల్‌డవలప్‌మెంట్ సెంటర్లో నాలుగు నెలల పాటూ స్టయిఫండ్‌తో కూడిన శిక్షణనిచ్చి కంపెనీకి చెందిన యూనిట్లలో ఉద్యోగాలిస్తామన్నారు. 300 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు రిజిస్ట్రేషన్ చేసుకోగా పూల్ క్యాంపస్ డ్రైవ్‌కు 200 మంది హాజరయ్యారని వారిలో 150 మంది ఆన్‌లైన్ పరీక్షలో అర్హత సాధించి టెక్నికల్ రౌండ్‌కు ఎంపికైనట్లు ఐఐపీటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీటీ కృష్ణ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలో వెల్లడిస్తామని కంపెనీ ప్రతినిధులన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ టెక్నాలజీస్ డైరెక్టర్ కె.పద్మప్రియ, కంపెనీ మేనేజర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రఘువంశ రామయ్య.. సుగుణాల సీతమ్మ
వరమాలకై వేచె సమయాన..
శివధనువు విరిచాకె.. వధువు మది గెలిచాకె
మోగింది కల్యాణ శుభవేళ..
కల్యాణం.. వైభోగం.. శ్రీరామచంద్రుని కల్యాణం...

అన్నట్లుగా ఏకశిలానగరం పులకరించింది. శ్రీరామ నామస్మరణతో ఒంటిమిట్ట మార్మోగింది. ఆంధ్రా భద్రాద్రి, దక్షిణాది అయోధ్యగా పేరొందిన ఏకశిలానగిరి ఒంటిమిట్ట కోదండరామాలయంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం నిండు వెన్నెలలో సీతారాముల కల్యాణాన్ని టీటీడీ ఆధ్వర్యంలో నభూతో నభవిష్యతి అన్న రీతిలో నిర్వహించారు. ముందుగా రామయ్యకు యజ్ఞోపవీతం, సీతమ్మకు స్వర్ణ కిరీటం కానుకగా అందించారు. ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దంపతులు అందించారు. స్వామివారి కల్యాణాన్ని చూసేందుకు భక్తులు విశేషంగా తరలి రావడంతో ఒంటిమిట్ట జనసంద్రంగా మారింది.



కళాకారుల నృత్యం





పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దంపతులు




ఆలయ శిల్పకళను పరిశీలిస్తున్న సీఎం



ఎదుర్కోలు దృశ్యం





సీతారాముల కల్యాణం తిలకిస్తున్న చంద్రబాబు దంపతులు

కార్పొరేషన్ కార్యాలయంలో
అగ్నిప్రమాదం
మంటలు ఆర్పిన సెక్యూరిటీ



దగ్ధమైన టేబుల్, రికార్డులు



రాజమహేంద్రవరం సిటీ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని కొన్ని పాత వస్తువులు నిల్వ చేసిన బిల్లు కలెక్టర్‌ల విభాగం గదిలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అయ్యి అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ గదిలో గోడకు అమర్చిఉన్న సైడ్ ఫ్యాను గుండా నిప్పులు చెలరేగి కింద ఉన్న పాత టేబుల్, దానిపై ఉన్న పాత ఫైల్స్ (వ్యర్థమైనవి) పాక్షికంగా దగ్ధమయ్యాయి. మంటల పొగ రావడంతో సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై ఫైర్ సేఫ్టీ గ్యాస్‌తో మంటలను అదుపుచేశారు. ఘటనలో పాక్షిక నష్టం జరిగింది. అయితే అదే రూమ్‌లో ఇంకా పాత ఫైల్స్, సెంట్రల్ ఏసీ అవుట్‌డోర్ కంప్రెజర్ల భద్రపరిచే పెద్దపెద్ద కాగితపు అట్ట బాక్సులు, ఫర్నీచర్ ఉంది. వెంటనే స్పందించకపోతే క్షణాల్లో దగ్ధమై పెద్దప్రమాదమే జరిగి ఉండేది.

డీఎల్‌డీవో కార్యాలయానికి రంపచోడవరం పీఆర్ అతిథిగృహం కేటాయింపు

రంపచోడవరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో ఉన్న పీఆర్ అతిథి గృహాన్ని డివిజనల్ స్థాయి డెవలప్‌మెంట్ అధికారి కార్యాలయానికి కేటాయించినట్టు జిల్లా పరిషత్ ముఖ్య కార్యానిర్వాహణాధికారి వీవీవీఎస్ లక్ష్మణరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ గృహాన్ని ప్రభుత్వం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కోసం కోరుతూ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గతంలో జిల్లా పరిషత్ సీఈవోకు గతంలో లేఖ రాశారు. ఆ లేఖను పరిశీలించిన సీఈవో ఎమ్మెల్యేకు కేటాయించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. కాగా అదే అతిథి గృహంలో వైసీపీ ఎమ్మెల్సీ వైసీపీ జట్పీటీసీ కార్యాలయం నడుస్తుండడంతో వివాదంగా మారింది. దీనిపై శుక్రవారం వివిధ పత్రికల్లో జిల్లా పరిషత్ సీఈవోపై వచ్చిన కథనాలపై ఆయన వివరణ ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, పంచాయితీ కార్యదర్శి ఇచ్చిన సూచనల మేరకు పీఆర్ అతిథి గృహాన్ని డివిజన్ స్థాయి అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.

సారూ... మరిచారా రూలు!



మీకు రూల్స్ పాటించడమే వచ్చు.. మాకు బ్రేక్ చేయడం కూడా వచ్చు.. ఇది ఓ సినిమాలోని పోలీసు డైలాగ్. ఈ ఫొటో చూస్తుంటే ఆ డైలాగ్‌ని నిజం చేసినట్టుంది కదండి!. హెల్మెట్ లేదు.. బండికి నెంబరు లేదు.. సెల్‌ఫోన్ మాట్లాడుకుంటూ.. ఒక చేత్తో డ్రైవింగ్ చేస్తూ ఓ పోలీసు అధికారి యూనిఫామ్‌లో బుల్లెట్‌పై తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు రోడ్డులో వెళ్తూ కనిపించిన వైనమిది. రూల్స్ సాధారణ ప్రజలకే గానీ మాకు కాదన్నట్టు ఉన్న అధికారి వ్యవహార శైలి చూసి అటుగా వెళ్తున్నవారు విస్తుపోయారు.

–రాజమహేంద్రవరం(ఆంధ్రజ్యోతి)

ఉత్సాహం.. ఉరకలు..

- చేబ్రోలులో గుర్రాల పరుగు ప్రదర్శన పోటీలు
- భారీగా తరలివచ్చిన ప్రజలు, కిక్కిరిసిన రహదారులు
- అనకాపల్లి అశ్వానికి మొదటిస్థానం



చేబ్రోలులో నిర్వహించిన పోటీల్లో పరుగెడుతున్న గుర్రం

గొల్లప్రోలురూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో శుక్రవారం రాష్ట్రస్థాయి గుర్రాల పరుగు ప్రదర్శన పోటీలు నిర్వహించగా ఉత్సాహపూరిత వాతావరణంలో సాగాయి. చేబ్రోలు బైపాస్‌రోడ్డులో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నివాసం చెంతనే ఉన్న రహదారిలో సీతారామ ఆలయకమిటీ, జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 30కిపైగా గుర్రాలు పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో తొలిసారి గుర్రాల పోటీలు నిర్వహించడంతో వీటిని తిలకించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. పరిసర రహదారులన్ని జనసందోహంతో కిక్కిరిసిపోయాయి. గుర్రాలు పరుగెడుతుంటే ఉత్సాహంగా వారి వెంట పరుగెత్తేందుకు ప్రజలు ప్రయత్నించడంతో వారిని నియంత్రించడం నిర్వాహకులకు కష్టసాధ్యంగా మారింది. పోటీల్లో తొలి పది స్థానాల్లో నిలిచిన గుర్రాలకు నగదు పురస్కారాలు, షీల్డులు అందజేశారు. కార్యక్రమంలో అనకాపల్లి, పాయకరావుపేట జనసేన ఇన్‌చార్జిలు గడ్డం బుజ్జి, ఓరుగంటి పెదకాపు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బుర్రా అనుబాబు, ఓరుగంటి దొరబాబు, బుద్దాల చంటి, చల్లా లక్ష్మి, శివ, పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పోటీలు తిలకించేందుకు భారీగా తరలివచ్చిన జనసందోహం

విజతలు వీరే...

రాష్ట్రస్థాయి గుర్రాల పరుగు ప్రదర్శన పోటీల్లో నిర్దేశించిన 2.20 కిలోమీటర్ల దూరాన్ని అనకాపల్లి జిల్లా చేనుల అగ్రహారం మణి(జెస్సీ)కి చెందిన గుర్రం 3 నిమిషాల 2 సెకన్ల 18 పాయింట్ల సమయంలో పరుగెత్తి ప్రథమస్థానంలో నిలిచింది. రామన్నపాలెం చోడమాంబిక విక్రమ్ గుర్రం 3-21-08 సమయంలో, అంకుపాలెం మోదమాంబ మురుగన్ గుర్రం 3-21-87 సమయంలో, ఆర్‌ఆర్‌పేట దాడి రాముడు(భగి) గుర్రం 3-22-37, దేవర సింగపూరు సత్యనారాయణ గుర్రం 3-25-54, కోటనందూరు శివరాజు బ్రదర్స్(రాఖి) గుర్రం 3-27-05, సామర్లకోట జగదీష్ రాజా గుర్రం 3-30-17, శివరాజు బ్రదర్స్(చిన్ని) గుర్రం 3-31-11, ఆర్‌ఆర్ పేట దాడి నూర్ హనుమంత్ (చిన్ని) గుర్రం 3-31-92, రామన్నపాలెం చోడమాంబిక రాకెట్ గుర్రం 3-32-65 సమయంలో పరుగెత్తి తొలి పదిస్థానాల్లో నిలిచాయి. బెస్ట్ రైడర్‌గా మణికంఠ ఎంపికయ్యారు.



ప్రథమ విజేతకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

అన్నవరంలో సీతారాములకు...
వేడుకగా వనవిహార మహోత్సవం



వనవిహారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పండితులు

అన్నవరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్రపాలకులైన సీతారాముల దివ్య కల్యాణ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం వనవిహార మహోత్సవం వేడుకగా జరిగింది. సాయంత్రం 4గంటలకు నవదంపతులైన సీతారాములను, పెళ్లి పెద్దలైన సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను కొండపై నుంచి మేళతాలాలతో కొండదిగువన ఉన్న దేవస్థానం ఉద్యానవనానికి తోడ్కొనివచ్చారు. ప్రత్యేక వేదికలపై ఆశీనులు గావించి పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. చతుర్వే పండితులు వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వివాహ బడలికలో ఉన్న నవదంపతులు సేదతీరేందుకు ప్రతీకగా ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కార్యక్రమంలో ఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు చక్రస్నానం

సీతారాముల కల్యాణోత్సవాల్లో భాగంగా శనివారం నవదంపతులకు చక్రస్నాన కార్యక్రమం నిర్వహిస్తారు. సాయంత్రం 4గంటలకు నాకబలి, దండియాడింపు కార్యక్రమాలు ఉంటాయి.

కలశ పునఃప్రతిష్ఠ పూజలు

అన్నవరం దత్తత దేవాలయమైన నర్సీపట్నం మండలం బలిఘట్టం సత్యదేవుని ఆలయంలో శుక్రవారం కలశ పునఃప్రతిష్ఠ పూజలు వైభవోపేతంగా జరిగాయి. ఆలయ దత్తత సమయంలో కలశప్రతిష్ఠ చేపట్టగా వానరాలు వాటిని ధ్వంసం చేశాయి. విషయం తెలుసుకున్న దేవస్థానం అధికారులు శుక్రవారం అక్కడకు పండితులతో చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఏఈవో కొండలరావు తదితరులు ఉన్నారు.



కలశ పునఃప్రతిష్ఠ నిర్వహిస్తున్న పండితులు

'లోవ'లో శాస్త్రోక్తంగా మెట్లోత్సవం

తుని రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా తుని మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ లోవలో శుక్రవారం మెట్లోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే దివ్య హాజరయ్యారు. ఆమెకు ఆలయాధికారులు, ఈవో విశ్వనాధరాజు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. రూ.30లక్షలతో ప్ర త్యేకమైన రాతితో నిర్మించిన సుమారు 60 మెట్లను పసుపు, కుంకుమ పెట్టి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండే ప్రత్యేకమైన రాతితో మెట్లను దేవస్థానం అధికారులు నిర్మించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో లోవ దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యనమల రాజేష్, చింతమనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు పాల్గొన్నారు.



ఆలయంలో నిర్మించిన మెట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నేడు ఎడ్లపరుగు పోటీలు

గొల్లప్రోలు రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం చేబ్రోలులో శనివారం రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలు జరగనున్నాయి. సీతారామస్వామి ఆలయకమిటీ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగే పోటీల సీనియర్, జూనియర్ విభాగాల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఎడ్ల జతలు ఇప్పటికే చేబ్రోలు చేరుకున్నాయి. చేబ్రోలు అడవి పుంత రోడ్డులో ఉదయం 6 గంటలు నుంచి పోటీలు ప్రారంభవుతాయి.

రైలు ఢీ కొని వ్యక్తి మృతి

తుని రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన తుని రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అన్నవరం రావికంపాడు రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు 45ఏళ్ల వ్యక్తిని ఢీకొనడంతో అక్కడకక్కడే మృతిచెందినట్టు రైల్వే పోలీసులు తెలుపుతున్నారు. వివరాలు కానరాకపోవడంతో మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రికి రైల్వే పోలీసుల తరలించి భద్రపరిచారు. వివరాలు తెలిస్తే రైల్వే పోలీసులను సంప్రదించాలని ఎస్‌ఐ జి.శ్రీనివాసరావు కోరారు.

నిరగకాసే.. కనువిందు చేసే

కాకినాడ జిల్లా సామర్లకోట ఏడీబీ రోడ్డులోని పామాయిల్ తోటలో ఓ పనస చెట్టుకు ఏకంగా 132 కాయలు కాసి కనువిందు చేస్తుంది. చెట్టుకు 3 అడుగుల నుంచి సుమారు 50 అడుగుల ఎత్తు వరకూ వివిధ పరిమాణాల్లో పనసకాయలు కాశాయి. అలాగే సామర్లకోట బీబీఆర్ ఉన్నత పాఠశాల ఎదుట వీధిలో కర్రి సూర్యనారాయణకు చెందిన ఇంటి ఆవరణలో చెట్టు మొదలు ఆరు అంగుళాల ఎత్తు నుంచి సుమారు 15 అడుగుల ఎత్తు వరకూ సుమారు 42 పనసకాయలు కాశాయి.

–సామర్లకోట (ఆంధ్రజ్యోతి)





హాకీ చాంపియన్‌షిప్ విజేత కాకినాడ



ట్రోఫీ అందుకుంటున్న కాకినాడ జిల్లా జట్టు సభ్యులు

కార్పొరేషన్(కాకినాడ), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఈనెల 6 నుంచి 9 వరకు ధర్మవరం శ్రీ సత్యసాయి జిల్లాలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లా జూనియర్ బాలుర హాకీ చాంపియన్‌షిప్ పోటీలకు సంబంధించి ఫైనల్స్‌లో కాకినాడ జిల్లా జట్టు కడప జిల్లా జట్టుపై 2-0 తేడాతో గెలుపొంది విజేతగా నిలిచిందని జిల్లా హాకీ సంఘ కార్యదర్శి నందు శ్రీనివాసరావు తెలిపారు. జట్టును జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ అభినందించారు. కోచ్‌లు వి.రవిరాజు, నాగేంద్రకుమార్, జిల్లా హాకీ సంఘ అధ్యక్షులు ఏ.బాబ్జి, సంఘ కార్యదర్శి కె.నూకరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్, సూరిబాబు, పరశురాం, పరశురాం ఉన్నారు.

ధర్మవరంలో వైభవంగా కలశాల ఊరేగింపు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో అయ్యప్పస్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం 108 కలశాలతో ర్యాలీ నిర్వహించారు. గురుస్వాములు, వేలు చంటిల పర్యవేక్షణలో ధర్మవరం అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో శివాలయం వద్ద అయ్యప్పస్వామికి పూజలు నిర్వహించి అనంతరం 108 మంది కలశాలతో స్వామిని వైభవంగా రథంపై ప్రధాన రహదారిపై ఊరేగించారు. 18 రకాల ద్రవ్యాలతో స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ర్యాలీలో గ్రామ ప్రముఖులు ఎం.మురళీరాజు, దాట్ల అప్పన్నబాబు, బొల్లు కొండబా బు, ఇంధన ఏసుబాబు, నానిపల్లి చంటి, బొడ్డు వెంకటేశ్వరరావు, గంగాధర్ రాయుడు పాల్గొన్నారు.





కాకినాడ జిల్లా ధర్మవరంలో కలశాలతో ఊరేగింపు దృశ్యం

అత్తను కొట్టి చంపుతానని బెదిరించిన కోడలిపై కేసు

కొవ్వూరు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): అత్తను కొట్టి చంపుతానని బెదిరించిన కోడలిపై కేసు నమోదు చేసినట్టు కొవ్వూరు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా దొమ్మేరుకు చెందిన పోలినాటి దుర్గాప్రసాద్‌కు కాకినాడ జగన్నాధపురానికి చెందిన నాగమణితో వివాహం జరిగింది. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో 2 ఏళ్లుగా విడిగా ఉంటున్నారు. దుర్గాప్రసాద్ నిడదవోలులో ఉంటున్నాడు. అప్పుడప్పుడు నాగమణి దొమ్మేరులోని అత్త పోలినాటి మంగాదేవి ఇంటికి భర్త గురించి ఆరా తీస్తూ అత్తతో గొడవపడి వెళ్తుంటుంది. ఈనెల 8న నాగమణి, ఆమె అక్క కుమార్తె దేవితో కలిసి వచ్చి అత్తను కొట్టి, చంపుతానని బెదిరించడంతో మంగాదేవి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

WANTED

BPDSS Security Office, Kakinada. Required Data Entry Clerk, Field Inspector Contact No: 7674925999, 9848127458

AJD:229776

BUSINESS OFFER

ఫోన్: 8376001873, 9643010487, 8376089771, 011-25920179

AJH-003082

WANTED

Ph: 99120 11499, 99120 11899. AJH-003147

4 Lines CLASSIFIED Rs.230/- Only

నాలుగు సెమీ మెక్‌నైజ్డ్ ఇసుక రీచ్‌లు
అందరూ టన్నుకు రూ.35 కోట్ చేసిన వైనం
లాటరీలో విజేతలుగా నాలుగు కంపెనీలు

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లాలో గోదావరి ఇసుక ర్యాంపుల్లో నాలుగు రీచ్‌లకు సెమీ మెకనైజ్డ్ ఇసుక రీచ్‌లుగా అనుమతిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో మొత్తం పది సెమిమెకనైజ్డ్ రీచ్‌లను గుర్తించగా అందులో జిల్లా అవసరాల కోసం నాలుగు రీచ్‌లకు టెండర్లు పిలిచారు. బ్రిడ్జిలంక, పక్కిలంక రీచ్‌లకు 43 దరఖాస్తులు, చిడిపికి 42, ఆరికరేవులకు 48, పురుషోత్తపల్లికి 29 మొత్తం 162మంది టెండర్ల దాఖలు చేశారు. అందులో 124 దరఖాస్తులు అర్హత సాధించాయి. కానీ ఈ 124మంది దరఖాస్తుదారులు టన్నుకు రూ.35 మాత్రమే కోట్ చేయడంతో అధికారులు లాటరీ తీశారు. అందులో ప్రక్కిలంక రీచ్ ఎనర్జీవో ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డీపీ ర్యాంప్ గాలి సుబ్బరాజు కనస్ట్రక్షన్ కంపెనీకి, ఆరికరేవులను కేవీవీఎస్ఎన్ ఇన్‌ప్రా(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, పురుషోత్తపల్లి శ్రీసాయిబాలాజీ కనస్ట్రక్షన్స్‌కు దక్కాయి. ఈ ర్యాంప్‌లను వారం రోజుల్లో నిర్వాహకులకు అప్పగించి ఇసుక తీత ఆరంభిస్తారని జేసీ ఎస్.చిన్నరాముడు, జిల్లా మైన్స్ అధికారి ఫణిభూషణ్ రెడ్డి తెలిపారు. ఈ ర్యాంప్‌ల నుంచి మొత్తం 24 లక్షల 6 వేల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యమవుతుందని స్పష్టం చేశారు. మునికూడలి పట్టాభూములకు చెందిన ర్యాంప్‌లను కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. ఇక మరొక ఐదు మెకనైజ్డ్ రీచ్‌లను ఇతర జిల్లాలకు కేటాయించారు. పెండ్యాల రీచ్‌ను పశ్చిమగోదావరి జిల్లా, కుమారదేవం రీచ్‌ను విశాఖపట్నం అవసరాలకు, తాడిపూడి రీచ్ ఏలూరు జిల్లా అవసరాలకు, సింగవరం రీచ్ అనకాపల్లి అవసరాలకు, కాటవరం రీచ్‌ను కాకినాడ అవసరాలకు కేటాయించినట్టు తెలిపారు.

16 గ్రామాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్రతిపాదనలు సిద్ధం
పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్

ధవళేశ్వరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో చింతూరు పరిధిలో 32 గ్రామాలు ముంపు గ్రామాలుగా గుర్తించి లబ్ధిదారులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలుచేయడానికి ఇప్పటికే 16 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి వారికి అందించాల్సిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ప్రతిపాదనలు తన కార్యాలయానికి అందినట్టు ధవళేశ్వరంలోని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన 16 గ్రామాలకు ఈనెల 30లోగా గ్రామసభలు నిర్వహించి తుది ప్రతిపాదనలు అందిన వెంటనే ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్ అనుమతి కోసం పంపనున్నట్టు శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలో కలిసిన ముంపు బాధితులకు తెలియజేశారు.

సాగరతీరం.. విన్యాసాలమయం

కాకినాడలో కొనసాగుతున్న 'టైగర్ ట్రంప్-25'
పాల్గొన్న ఇండియా- అమెరికా దేశాల 1000 మంది త్రివిధ దళాల సభ్యులు

సర్పవరం జంక్షన్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలం సూర్యారావుపేట నేవల్ ఎన్‌క్లేవ్‌లో ఇండియా- అమెరికా త్రివిధ దళాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న టైగర్ ట్రంప్- 2025 యాంపీబీఎస్ విన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అమెరికాకు చెందిన యుద్ధ నౌకలతో పాటు ఇండియాకు చెందిన ఐఎన్ఎస్ జలస్వ, ఐరావత్ యుద్ధనౌకలు ఈ విన్యాసాల్లో పాల్గొని యుద్ధ సమయంలో శత్రు దేశాలపై చేసే వీరోచిత పోరాటల ప్రదర్శన, దేశ అంతర్గత భద్రత, విపత్తులు, ఆపద సమయంలో మానవతా సమయం అందించే రెస్క్యూ సమయంలో అందించే సేవలను కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. తీరప్రాంతంలో స్పేస్ ఐఆర్‌ఎఫ్‌ను భద్రపరచడంతో పాటూ ప్రకృతి వైపరీత్యం, హాస్పిటల్ తదితర వాటిపై విన్యాసాలు ప్రదర్శించారు. ఇరుదేశాలకు చెందిన సుమారు 1000 మంది త్రివిధ దళాల సభ్యులు విన్యాసాల్లో పాల్గొని యుద్ధ సమయాల్లో నిర్వహించే విధులు, పోరాటాలను ప్రదర్శించారు. భారత్ భూభాగంలోకి ఉగ్రవాదుల చొరబాట్లు, భూభాగం ఆక్రమణకు ప్రయత్నిస్తున్న శత్రుదేశాలపై త్రివిధ దళాలు దాడులు చేసి, శత్రువు శిబిరాలపై ఆకాశ, జల, భూ భాగంపై నుంచి మెరుపు దాడులతో ఆట కట్టించారు. మెకనైజ్డ్ లాంగ్ ల్యాండింగ్ క్రాఫ్ట్‌లు, ల్యాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్, ల్యాండింగ్ షిప్ ట్యాంకులు, యుద్ధ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, యుద్ధ ట్యాంకర్ల విన్యాసాలు ఎంతో అబ్బురపరిచాయి.







నౌకాదళం యుద్ధ హెలికాప్టర్ నుంచి రోప్‌తో కిందకు తిగుతున్న కమాండోలు, సముద్రంలో నుంచి యుద్ధానికి ఆయుధాలతో బయటకువస్తున్న సైనికులు

ఇరుదేశాల సంబంధాలు మరింత పటిష్టం
హైదరాబాద్ యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్

టైగర్ ట్రంప్ పేరిట ఇండియా-అమెరికా త్రివిధ దళాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలతో ఇరుదేశాల మధ్య స్నేహ పూర్వక వాతావరణం, బంధం మరింత బలపడుతుందని హైదరాబాద్ యూఎస్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్ పేర్కొన్నారు. యాంపీబీఎస్ విన్యాసాలను తిలకించేందుకు శుక్రవారం కాకినాడ తీరానికి ఇరుదేశాల త్రివిధ దళాల అధికారులతో కలసి వచ్చారు. ఇరుదేశాల అధికారులకు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఘన స్వాగతం పలికారు. జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ ఏటా సంయుక్తంగా నిర్వహిస్తున్న సైనిక విన్యాసాలతో కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. ఈ కసరత్తు వల్ల విన్యాసాల్లో ఇరుదేశాల త్రివిధ దళాలకు ఉన్న ప్రతిభ, మెళకువలను ప్రదర్శించి మరింత పటిష్టంగా ఉండేందుకు తోడ్పడుతుందన్నారు. మా బలగాలు మునుపెన్నడూ లేనంతగా సన్నిహితంగా పని చేస్తున్నాయన్నారు. టైగర్‌ట్రంప్ వంటి వ్యాయామాలు, కసరత్తు ద్వారా యునైటెడ్ స్టేట్స్, భారత్‌ల మధ్య పరస్పర భద్రతా లక్ష్యాలను సాధించేందుకు దోహదంచేస్తుందన్నారు. బందోబస్తు ఏర్పాట్లను ఎస్‌డీపీవో దేవరాజ్ మనీష్ పాటిల్, రూరల్ సర్కిల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ పర్యవేక్షించారు.



జెన్నిఫర్ లార్సెన్‌తో కరచాలనం చేస్తున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

బూత్ లెవెల్ అధికారులతో ఆర్డీవో సమీక్ష

పెద్దాపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్డీవో కార్యాలయంలో బూత్‌లెవెల్ అధికారులతో ఆర్డీవో కె.శ్రీరమణి నియోజకవర్గస్థాయిలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలవారీగా సమీక్ష చేపట్టాలని, ఒక పోలింగ్ బూత్ 800నుంచి 1200 మం ది ఓటర్లు మించకుండా ఓటర్ల జాబితాను రూపొందించుకోవాలన్నారు. అనంతరం పలు విషయాలపై సమీక్ష చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్.వెంకటలక్ష్మి, తదితరులు ఉన్నారు.


పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కృష్ణారావు, ఎమ్మెల్యే కొండబాబు


పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రూరల్ ఎమ్మెల్యే నానాజీ తదితరులు


జేఎన్‌టీయూకేలో జ్యోతిరావు పూలే, సావిత్రీ భాయి పూలే విగ్రహాలకు నివాళులర్పిస్తున్న వర్శిటీ అధికారులు


పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అడ్మిన్ ఎస్పీ భాస్కర్‌రావు

అణగారిన వర్గాల కోసం పాటుపడిన పూలే

• ఘనంగా పూలే జయంతి

వేడుకల్లో పాల్గొన్న నాయకులు, అధికారులు

కాకినాడ సిటీ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాలకోసం జీవితాన్ని దారపోసిన మహనీయుడు జ్యోతీరావు పూలే అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాజ్యోతీరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కొండబాబు, టీడీపీ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, నాయకులు నులు కుర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కొల్లాబత్తుల అప్పారావు, కొండా వినాయక్, గదుల సాయిబాబు, తుమ్మల రమేష్, వొమ్మి బాలాజీ, బలసాడి రంగారావు, పప్పు దుర్గారమేష్, రవి, బద్రి, నాని పాల్గొన్నారు.


కాకినాడ నగరంలో జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు


పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాయక్

పూలే ఆశయ సాధనకు పునరంకితం కావాలి

● కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ

పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పునరంకితమై దేశ ప్రగతికి బాటలు వేయాలని కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, ట్రాన్స్‌కో కాకినాడ సర్కిల్ ఎస్ఈ జి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఉద్యోగులు శుక్రవారం స్థానిక విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద నిర్వహించారు. తొలుత అతిథులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం బీఎల్‌వీ ప్రసాద్, ఎస్ఏవో ఆది నారాయణ, సంఘం అధ్యక్షుడు పి.నాగేంద్ర, కడలి నాగరాజు, 1104 డివిజనల్ నాయకులు శ్రీనివాస్, బాలాకుమార్, పుల్లేటికుర్తి శ్రీనివాస్, రాయుడు సతీష్, చలం, శ్రీనుబాబు, రామకృష్ణ, బీసీ ఉద్యోగుల సంఘం నాయ కులు, విద్యుత్‌శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే నానాజీ విద్యుత్ ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవిలో ఎక్కడ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

పూలే జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాలి

● పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కృష్ణారావు, ఎమ్మెల్యే కొండబాబు

పూలే జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి కార్యక్రమాన్ని స్థానిక గరల్స్ మహిళా పాలిటెక్నిక్ సమీపంలోని పూలే విగ్రహవద్ద శుక్రవారం 93 బీసీ కులాల ఐక్యవేదిక, బీసీ జేఏసీ, ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఐక్యవేదిక అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర గణేష్‌బాబు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కృష్ణారావు, కొండబాబులు పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో సేఫ్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, బీసీ జేఏసీ కన్వీనర్ చొల్లంగి వేణుగోపాల్, నాయకులు పెంకే శ్రీనివాసబాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, గదుల సాయిబాబు, కుండల సాయి కుమార్, ఏవీడీ మెంటారావు, రాయుడు నాగేశ్వరరావు, మల్లాడి రాజు, రాయుడు సుధాకర్ పాల్గొన్నారు.

కాకినాడ క్రైం: జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే 199 వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి అడ్మిన్ ఎస్పీ ఎంజేవీ భాస్కర్‌రావు పూల మాలలువేసి ఘన నివాళులర్పించారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు, ఎస్ బీ డీఎస్పీ సీహెచ్ శ్రీరామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

కార్పొరేషన్(కాకినాడ): జ్యోతిరావుపూలే 199వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు కాకినాడలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. నాయకులు చోడిశెట్టి రమేష్, సాధనని, హరిరామ్ ప్రసాద్, నాని పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో..

జీజీహెచ్ (కాకినాడ): జిల్లా వైద్యఆరోగ్య శాఖ కార్యాలయంలో మహాత్మాజ్యోతిరావు పూలే 199 వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి డీఎంహెచ్‌ఓ డాక్టర్ జె.నరసింహ నాయక్ పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎల్‌ఏటీవో డాక్టర్ ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డాక్టర్ స్వప్న, డీఐవో డాక్టర్ సుబ్బరాజు, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ ప్రభాకర్‌రావు, డెమో ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం: మహాత్మా జ్యోతిరావుపూలే జయంతిని పట్టణ పరిధిలోని రామారావుపేట లోగల నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొల్లిశెట్టి రామ్‌కుమార్, ఓడమాని శివ, కాకి భార్గవి, పెద్దింటి పార్వతి తదితరులు ఉన్నారు.

పిఠాపురం: పిఠాపురం పట్టణంలో పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి జిల్లా ప్రధాన కార్యదర్శులు దాట్ల సూర్యనారాయణరాజు, గండి కొండలరావు, పట్టణ అధ్యక్షుడు ఓలేటి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్రీనివాస్, కంబాల నాగేశ్వరరావు, బుర్రి మురళీధరరావు, తోట ఏడుకొండలు, పసుపులేటి సత్యనారాయణ, యాళ్ల కృష్ణారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కాకినాడ మాజీ ఎంపీ,నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వంగా గీతావిశ్వనాథ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.కేశవరావు, జీవితా భీమా సంస్థ కార్యాలయంలో ఎల్ఐసీ బ్రాంచి మేనేజర్ జూపూడి రాము, అసిస్టెంట్ మేనేజరు వి.శ్రీనివాస్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గొల్లప్రోలు: గొల్లప్రోలు పట్టణం, మండలంలోని గ్రామాల్లో జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలపరిషత్ కార్యాలయం ఆవరణలోని పూలే విగ్రహానికి ఎంపీడీవో కర్రి స్వప్న పూలమాలలు వేసి నివాళులర్పించారు

జేఎన్టీయూకే: వర్శిటీలోని సెనేట్ హాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా డాక్టర్ కె.వెంకటరమణ, అతిథులుగా రెక్టార్ కేవీరమణ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్, ఓఎస్డీ కోటేశ్వరరావు, ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ అధికారి ఎం.కుమారస్వామి పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డైరెక్టర్లు, మాజీ వీసీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కరప: కరపలో శుక్రవారం సంఘసంస్కర్త మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకను అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న పూలే విగ్రహానికి ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మిసత్తిబాబు, రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు, టీడీపీ మండలాధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, సర్పంచ్ సాదే ఆశాజ్యోతి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీతో బాటు కార్యాలయ ఏవో బీఎల్ నరసింహం, ఈవోపీఆర్డీ సలాది శ్రీనివాసరావు, సిబ్బంది కార్తీక్, సుబ్రహ్మణ్యం, రామలక్ష్మి, తదితరులు పూలే చిత్రపటానికి నివాళ్లర్పించారు. ఆయా గ్రామాల్లో జరిగిన పూలే జయంతి కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా స్వర్ణ పుష్పార్చన

పెద్దాపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): స్థానిక మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకర్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కురం విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, వేద పండితులు పాల్గొన్నారు.

నేడు పిఠాపురంలో జాతీయస్థాయి వెబినార్

పిఠాపురం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పిఠాపురం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి వెబినార్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుభాషిణి ఆవిష్కరించారు. ఆర్థికరంగంలో వస్తున్న మార్పులు, అభివృద్ధికి అనుగుణంగా ఫండ్ అకౌంటింగ్‌పై ఈ వెబినార్ నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, పి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

14న పీజీఆర్ఎస్ రద్దు

పిఠాపురం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని పాడా కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈనెల 14వ తేదీన అంబేడ్కర్ జయంతి సందర్భంగా రద్దు చేసినట్లు పాడా ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.చైత్రవర్షిణి తెలిపారు. ఈ విషయాన్ని పిఠాపురం నియోజకవర్గంలోని అర్జీదారులు గమనించాలని కోరారు.

పోషకాహారంతోనే రక్తహీనత నివారణ

గొల్లప్రోలు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలులోని అంగన్‌వాడీ కేంద్రం-11లో హేండ్ వాష్, చిన్నారులు, కౌమార బాలికలు, గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మానసాదేవి తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్లు లీకవుతున్నా పట్టదా!


గొల్లప్రోలులో పైప్‌లైన్ నుంచి లీకవుతున్న తాగునీరు

గొల్లప్రోలు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడటంతోపాటు నీరు కలుషితమవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తోంది. తాటిపర్తిలోని బోర్ల ద్వారా గొల్లప్రోలు పట్టణంలోని రక్షిత తాగునీటి పథకానికి నీరు సరఫరా అవుతుంది. నెలరోజుల క్రితమే లీకేజీలకు మరమ్మతులు నిర్వహించడంతోపాటు పలుచోట్ల కొత్త పైపులైను ఏర్పాటు చేశారు. రోజుల వ్యవధిలోనే పైపులైనుకు లీకులు ఏర్పడి నీరు వృధాగా పోతోంది. లీకులవలన తాగునీరు కలుషితమవుతున్నదని పట్టణ ప్రజలు తెలిపారు. వారం రోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా నగరపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణం మరమ్మతులు నిర్వహించాలని కోరారు.

16న తెలుగు నాటకరంగ వేడుకలు

కార్పొరేషన్(కాకినాడ), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): తెలుగు నాటకరంగ దినోత్సవ వేడుకలను ఈనెల 16న దియంగ్మెన్స్ హ్యాపీక్లబ్ ఆధ్వర్యంలో దంటు కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దంటు భాస్కరరావు, వీవీ రావులు తెలిపారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు దంటు సూర్యారావు స్మారక ప్రతిభామూర్తి జీవితకాల సాధన కళాపురస్కారం అందజేస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైడ్స్ చైర్మన్ వైడి రామారావు హాజరవుతారన్నారు. అనంతరం నర్తనశాల పౌరాణిక పద్యనాటకం ప్రదర్శిస్తారని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలతో విద్య

సామర్లకోట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని సదుపాయాలతో విద్య ఉచితంగా అందజేస్తున్నందున తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పాలని అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ సూచించారు. శుక్రవారం సామర్లకోటలోని పలు ప్రాంతాలలో విద్యార్థుల ఎన్రోల్‌మెంట్ ప్రక్రియలో భాగంగా నందమూరి తారకరామారావు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు చెంది 5వ తరగతి నుంచి 6వ తరగతికి ప్రమోట్ అయిన విద్యార్థులను సమీకరించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై అవగాహన కల్పించారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్యం

● కలెక్టర్ షాన్‌మోహన్

● మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన


జాబ్ మేళాను ప్రారంభిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

పెద్దాపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులకు ఉపాధి కల్పన ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. స్థానిక మహారాణి కళాశాలలో వికాస సహకారంతో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను కలెక్టర్ షాన్‌మోహన్ రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, కౌడా చైర్మన్ తుమ్మల బాబుతో కలిసి శుక్రవారం జాబ్ మే ళా ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో ఒక మెగా జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. ఉద్యోగం రాలేదని నిరుత్సాహం చెందకుండా మళ్లీ బాగా ప్రిపేర్ అయ్యి వచ్చేసారి నిర్వహించే జాబ్‌మేళాకు హాజరై ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. ఎంపీ సతీష్ మాట్లాడుతూ గత తొమ్మిది నెలల్లో ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లాలో సుమారు పదివేల ఉద్యోగాలు ఇవ్వడం చాలా మంచి పరిణామమన్నారు. ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం నియోజకవర్గంలో వివిధ కంపెనీల్లో 20వేల మంది ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఇదే కాకుండా నాలుగు ఐదు కంపెనీలతో ఉద్యోగాల కల్పనకు మాట్లాడి ఏర్పాట్లు చేశామన్నారు. 35కంపెనీలు వచ్చాయని సుమారు 1100మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరమణి, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, ఎంపీడీవోలు శ్రీలలిత, హిమమహేశ్వరి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

చేబ్రోలులో ఘనంగా రథోత్సవం


సీతారాముల రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గొల్లప్రోలురూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో శుక్రవారంరాత్రి సీతారాముల వారి రథోత్సవం వైభవంగా జరిగింది. గ్రామంలో కొలువయి ఉన్న సీతారామస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం ఉత్సవమూర్తులను రథంపై ఉంచి గ్రామ వీధులు గుండా భక్తులు లాగారు. అనంతరం శివారులోని చెరువు ప్రాంతానికి అర్ధరాత్రి చేరుకుంది. రహదారులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. రథంవద్ద భారీ ఎత్తున బా ణాసంచా కాల్చారు. స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. కాగా రథోత్సవానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొద్ది రోజులుగా ఆలయంలో పూజలు, ఇతర కార్యక్రమాలకు గంట కొట్టే విషయంలో రెండు వర్గాల మధ్య వివాదం నెలకొనడం, పోలీసుల జోక్యంతో సమసిపోవడం జరిగాయి. ఈ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్ఐలు, ఏఎన్ఎస్ పార్టీతో సహా 80మంది పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు.

యూపీఈఐఎఫ్ రూరల్ అన్ ఎయిడెడ్ పాఠశాలల అధ్యక్షుడిగా చక్రపాణి


యూపీఈఐఎఫ్ రూరల్ అన్ ఎయిడెడ్ పాఠశాలల అధ్యక్షుడిగా ఎన్నికైన చక్రపాణిని శాలువాతో సత్కరిస్తున్న శ్రీవిజయ్

కాకినాడసిటీ, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఫెడరేషన్ కాకినాడ రూరల్ ప్రైవేట్ అన్ ఎయిడెట్ పాఠశాలల అధ్యక్షుడిగా బి.రామచక్రపాణి ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. కాకినాడ అశోక్‌నగర్ ఎంఎస్ఎన్ పాఠశాలలో శుక్రవారం సాయంత్రం ఫెడరేషన్ కాకినాడ రూరల్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధ్యక్షుడిగా చక్రపాణి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ ఫెడరేషన్ రాష్ట్ర లీగల్ అడ్వయిజర్ మతుకుమిల్లి శ్రీవిజయ్ ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి పలు తీర్మానాలు చేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధిం చి పాఠశాలల పనితీరు విధి విధానాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం అధ్యక్షుడు చక్రపాణినిని శాలువతో సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. ఈ సమావేశానికి కాకినాడ సిటీ, రూరల్ నుంచి కరస్పాండెంట్లు హాజరయ్యారు.

బీజేపీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం

పెద్దాపురం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండలంలోని జి.రాగంపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తుమ్మల పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, అంగన్వాడీ, సచివాలయం, రైతుసేవా కేంద్రాలు, పులిమేరు పీహెచ్‌సీ కేంద్రాన్ని పరిశీలించారు. పథకాలు అమలుచేస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్నారు. భాస్కర్‌కాలనీలో రచ్చబండ కార్యక్రమంలో కాలనీవాసులు సమస్యలు తెలుసుకున్నారు. మోటూరి వీరబాబు, మంగరాజు, సత్యనారాయణ, ఏసుబాబు, దుర్గ పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 11(ఆంధ్ర జ్యోతి): జిల్లాలో కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాకినాడ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. కౌలు రైతుల చట్టాలను ప్రభుత్వం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఏపీ కౌలురైతుల సంఘం కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతి పత్రం ఇచ్చారు.

రక్తదానం చేసిన జాయింట్ కలెక్టర్


రక్తదానం చేస్తున్న జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా శుక్రవారం రక్తదానం చేశారు. జిల్లాకలెక్టర్ కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తొలుత జిల్లాజాయింట్ కలెక్టర్ రాహుల్‌మీనా రక్తదానం చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో రామ్మోహన్‌రావు, జగన్నాథం, మల్లేశ్వరరావు తదితరులు రక్తదానం చేశారు. కలెక్టరేట్ ఉద్యోగులతోపాటు, రెవెన్యూ, జిల్లాపరిషత్, పౌరసర ఫరాలశాఖ ఉద్యోగులు రక్తదానంచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మ న్ వైడీ రామారా వు, కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలి

● కలెక్టరేట్ ఎదుట బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో ధర్నా


కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

కలెక్టరేట్(కాకినాడ), ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలకు 52శాతం రిజర్వేషన్ కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ కాకినాడజిల్లా శాఖ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు మాత సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బీసీ సమరభేరి పేరిట ఈ ధర్నా నిర్వహించామన్నారు. బీసీలకు 52శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్నారు. బీసీల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభా ఉన్న బీసీల పట్ల నిర్లక్ష్యవైఖరి తగదని హెచ్చరించారు. బీసీల ఓటు బ్యాంకుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు బీసీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా బీసీలకు న్యాయంచేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పంపన రామకృష్ణ, ఇతర సంఘాల నాయకులు చొల్లంగి వేణుగోపాల్, అయినవిల్లి నారాయణగౌడ్, మాకినీడు భాస్కర్ రావు, పప్పు దుర్గా రమేష్, కోరుకొండ భానుమతి, పండు అశోక్‌కుమార్, తోటి చెంగల్‌రావు, సుబ్బారావు, అప్పారావు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల నిరసన

పెద్దాపురం, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పట్టణం లో ముస్లింలు స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. ముస్లిం యువకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో పట్టణ వీధుల్లో ర్యాలీ చేశారు. ముస్లిం నాయకులు ముక్తార్ అలీ, ముస్తఫా మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను దేశంలోని అన్ని మతాలకు, కులాలకు సమానంగా పంచాలని ముస్లిమేతరులకు సమాన హక్కులు కల్పిస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టిందని అది సరైనది కాదన్నారు. ఈ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆషిక్ లీ, సయ్యద్ ఖాదర్, షేక్ గౌస్, ఎంఎల్ అలీ తదితరులు ఉన్నారు.

ఇంటిలో అందరూ ఉండగానే చోరీ

కాకినాడ క్రైం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఇంటిలో అందరూ నిద్రిస్తుండగా దొంగలు చొరబడి బంగారం, వెండి, నగదును అపహరించుకుని పోయిన సంఘటన కాకినాడలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక కొవ్వూరు రోడ్డు, వినాయకుడి గుడి వీధిలో శ్రీనివాస వడివేలు, శైలజా కుటుంబం నివాసం ఉంటుంది. అయితే ఆ కుటుంబం గురువారం రాత్రి నిద్రపోయారు. అయితే వారు శుక్రవారం ఉదయం లేచి చూసేసరికి ఇల్లంతా చిందరవందరగా ఉంది. బీరువా తెరిచి ఉంది. లోపల చూస్తే 11కాసుల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి వస్తువులు, రూ. 15వేలు నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. అనంతరం శుక్రవారం శైలజా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



'దళారులను నమ్మి మోసపోవద్దు'

శంఖవరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని వ్యవసాయాధికారి పి.గాంధీ అన్నారు. శుక్రవారం కత్తిపూడిలో వరికోతలను, నూర్పిడిలను పరిశీలించి సూచనలు ఇచ్చారు. వరికోతలకు ప్రస్తుతం అనుకూలంగా లేనందున వాయిదా వేసుకోవాలని సూచించారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

బాలికలు ఉన్నత చదువులపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం

రంపచోడవరం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలోని కిశోరి బాలికలు ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. శుక్రవారం స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కిశోరి వికాసం కార్యక్రమంలో ఆయనతో పాటు సబ్‌కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ హాజరయ్యారు. ఈసందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన విద్యార్థుల కోసం ఉచిత భోజనంతో పాటు ఉచిత విద్యను అందిస్తోందన్నారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలపై దృషి పెట్టాలన్నారు. బాలికలు కూడా అన్ని రంగాల్లో ముందుండాలని, బాలికల రక్షణకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సంధ్యారాణి, ఏటీడబ్ల్యువో రామతులసి, ప్రధానోపాధ్యాయురాలు జి.నూకారత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా కుమారస్వామి రథోత్సవం





రథం లాగుతున్న దృశ్యం, రథోత్సవం దృశ్యం

మోతుగూడెం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ డొంకరాయిలో శుక్రవారం కుమారస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీశ్రీశ్రీ వినాయకకుమార్‌స్వామి ఆలయంలో మూలవిరాట్‌కు ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్యశర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం డొంకరాయి డ్యామ్ వద్దకు భక్తులు చేరుకుని శూలలు వేషధారణల్లో సుబ్రహ్మణ్యస్వామి నామస్మరణ చేస్తూ ఊరేగారు. మధ్యాహ్నం శ్రీశ్రీశ్రీ వినాయక కుమార్‌స్వామి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిచారు. ఛత్తీస్‌గఢ్, ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా ప్రాంతాలకు చెందిన 6వేలమంది అన్నప్రసాదం స్వీకరించారని కమిటీ సభ్యులు ఎం.రామకృష్ణ, ఎస్.దారబాబు, కె.బాబ్జి తెలిపారు. చింతూరు సీఐ తెల్లం దుర్గాప్రసాద్, డొంకరాయి ఎస్‌ఐ శివకుమార్, సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ బీ42 బెటాలియన్ పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే

ఎంపీటీసీ వెంకటరమణ



మోతుగూడెం: పూలేకు నివాళులర్పించిన ఎంపీటీసీ వెంకటరమణ

మోతుగూడెం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): వై.రామవరం మండలం బొడ్డగండి పంచాయతీ డొంకరాయి గ్రామ మార్కెట్ సెంటర్‌లో శుక్రవారం మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహానికి టీడీపీ ఎంపీటీసీ కరకా వెంకటరమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే విశేష కృషి చేశారన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరగని పోరాటం చేశారన్నారు. వార్డు మెంబర్ సత్యనారాయణ, గురప్ప, ప్రేమ్‌కిరణ్, యాకో బు, శ్రీను, వేణు, మూర్తి, కుమార్, ఏపీజెన్‌కో తెలుగునాడు విద్యుత్ కార్మిక యూనియన్ సభ్యులు పెనుగంటి సూరిబాబు, ఐఎన్‌టీయూసీ యూనియన్ సభ్యులు రమణమూర్తి, ఏపీ యూనియన్ సభ్యులు అచ్చియ్య, వివిధ కార్మిక సంఘ సభ్యులు, వర్తకసంఘ నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే జయంతి

అడ్డతీగల, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): అడ్డతీగల ఆదివాసీ భవనంలో శుక్రవారం అఖిల భారత రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు ఐ.రమణ, ఆదివాసీ సంఘ నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజానికి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఆదివాసీ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడేనికి పరిహారం అందించడానికి కృషి చేస్తా



పోలవరం ఆర్‌అండ్‌ఆర్ అడ్మినిస్ట్రేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న పోలవరం నిర్వాసితులు

కూనవరం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): మర్రిగూడెం గ్రామ అధికారుల తప్పిదం కారణంగా ఫేజ్-1లో ఉన్న గ్రామాన్ని ఫేజ్-2 కలపడంతో పోలవరం ఆర్‌అండ్‌ఆర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి వి.అభిషేక్‌ను ఆ గ్రామ నిర్వాసితులు కలిశారు. మర్రిగూడెం గ్రామానికి 2022లో నోటిఫికేషన్ ఇచ్చారని, దీనికి సంబంధించి ఇంటిస్ట్రక్చర్ వేల్యూయేషన్‌తో పాటు అన్ని సర్వేలు పూర్తి చేశారన్నారు. గ్రామసభ మాత్రమే నిర్వహించాల్సి ఉందన్నారు. గ్రామంలో మొత్తం 55 కుటుంబాలు ఉన్నాయని, వారిలో దళితులు కూడా ఉన్నారని గ్రామానికి చెందిన నిర్వాసితులు అభిషేక్‌కు వివరించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పరిటాల వెంకట్, చిలకం లక్ష్మణరావు, దారా సుజాత, భీరా కామేశ్వరి, కోరుకొండ లక్ష్మి, పడాల పుణ్యవతి, బల్గారి నాగేశ్వరరావు, వాడపల్లి వెంకటలక్ష్మి, దారా వెంకటేష్, రత్తమ్మ, కట్టిపోయిన పద్మ, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కట్ట బెట్టే ప్రయత్నం విరమించుకోవాలి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): టూరిజం అభివృద్ధి పేరుతో గిరిజన ప్రాంతాలను కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రయత్నం తక్షణం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు మానుకోవాలని ఆదివాసీ జేఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ, పీసా కమిటీ మండలాధ్యక్షుడు తాము సూరిబాబు డిమాండ్ చేశారు. నెల్లిమట్ల గ్రామంలో జేఏసీ నాయకులు వంతు బాలకృష్ణ అధ్యక్షతన ఆదివాసీ జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈనెల9న రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో టూరిజం అభి వృ ద్ధిపై వర్క్‌షాప్ నిర్వహించారని అన్నారు. అభివృద్ధి, టూరిజం మాటున ఏజెన్సీ ప్రాం తంలో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడమే దీని లక్ష్యమన్నారు. ఈప్రక్రియ మూడు నెలల నుంచి జరుగుతుందని ఆరోపించారు. పీసా చట్ట ప్రకారం గ్రామసభలు నిర్వహించి గిరిజనుల అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. గిరిజన ప్రాంతంలోకి కార్పొరేట్ సంస్థలను అనుమతించి భూగర్భ సంపద కొల్లగొట్టుకుపోయే విధానాలను గిరిజన ప్రజలు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ నేతలు ఈక నాగరాజు, నైని సత్తిబాబు, బొరగా ప్రసన్నకుమార్, పూసం పండరీనాథ్, ఈకా పవన్‌కుమార్ ఉన్నారు.

వీఆర్ఏ సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వై.రామవరం, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కారం కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. నైట్ డ్యూటీని నిలిపివేయాలని, పదోన్నతులు ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, వైసీపీ పాలనలో రికవరీ చేసిన డీఏను తిరిగి చెల్లించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అక్కమ్మ, చంద్రశేఖర్, దుర్గ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

అడ్డతీగల, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మంచి నడవడికతో ఉత్తమ విద్యను అభ్యసించాలని సీడీపీవో సిహెచ్.లక్ష్మి అన్నారు. అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కిశోరి వికాశం కార్యక్రమంలో సీడీపీవో లక్ష్మి మాట్లాడారు. బాలురు ద్విచక్ర వాహనాలు, కార్లు నడపరాదన్నారు. 18ఏళ్లు నిండకుండా బాలికలకు వివాహం చేయకూడదన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మండలంలోని పలు పాఠశాలల్లో కిశోరి వికాశం కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది సుధ, పావని, స్వర్ణ కుమారి, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

నిర్మాణ దశలోనే.. శిథిలావస్థకు!



పెదమల్లాపురంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయం

శంఖవరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): గత జగన్ ప్రభుత్వం గొప్పలు చెప్పింది తప్ప సచివాలయాల పరిస్థితి పెద్దగా పట్టించుకోలేదు. ఐదేళ్ల పరిపాలనలో కనీసం నిర్మాణాలు కూడా పూర్తి చేయ కుండా వేల కోట్ల రూపాయిలతో గుత్తేదారుల జేబులు నింపారు. ఇప్పుడు అవి నిర్మాణ దశలో ఉండగానే శిథిలావస్థకు చేరుకుంటున్నారు. అందుకు నిదర్శనంగా శంఖవరం మండలం పెదమల్లాపురం గ్రామం లో సుమారు రెండున్నర కోట్ల రూపాయిలతో నిర్మాణం ప్రారంభించగా స్లాబు దశలోనే నిలిచిపోయింది. దీంతో పాటూ మం డలంలో పలు భవనాలు వివిధ దశల్లో నిర్మాణం పూర్తికాకుండాలనే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే

మాజీ మంత్రి యనమల

పూలేకు ఘన నివాళి



తుని రూరల్: పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యనమల, ఎమ్మెల్యే దివ్య



ఏలేశ్వరంలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ సత్యవతి

తుని రూరల్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే అని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. శుక్రవారం పూలే జయంతిని పురస్కరించుకుని తేటగుంట టీడీపీ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, తుని ఎమ్మెల్యే యనమల దివ్యతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యనమల మాట్లాడుతూ సమాజంలో అసమానతలు, మహిళా హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, రొంగల అబ్బు, చిరంజీవి రాజు,చింతమనీడి అబ్బాయి ఉన్నారు.

జగ్గంపేట: మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా జగ్గంపేటలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పీడీఎస్‌యూ విజృంభన రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) నివాళులర్పించారు. జగ్గంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద పూలే విగ్రహానికి జగ్గంపేట జనసేన ఇన్‌చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, కురుముళ్ళ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అన్నారు. స్థానిక కోనేటి పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంపీడీవో సూర్యనారాయణ, సిబ్బంది పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. అలమండ దుర్గా ప్రసాద్, తూరౌతు గురవయ్య, వైభోగుల సుబ్బారావు, బూర్లు సత్తిబాబు, అలమండ వీర్రాఘవస్వామి, గూడవిల్లి అర్జునరావు, గూనాపు అశోక్, ఉడతల రమణారావు తదితరులున్నారు.

రౌతులపూడి: మండల పరిషత్ కార్యాలయం పూలే చిత్రపటానికి ఎంపీడీవో శివరామకృష్ణయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: స్థానిక కోర్టు వద్ద పూలే చిత్రపటానికి జడ్జి కాటం భాను, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాజాల చిట్టిబాబు, పి.మధుబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలాజ్ ఆధ్వర్యంలో ఆ సంస్థ ప్రతినిధులు బుగతాశివ పలువురు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ధర్మవరంలో ఎంఎంఆర్ చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు, కోలాతాతబాబు, జువ్వల నాగేశ్వరరావు, తోపాటి బాబ్జి, దొడ్డిపట్ల కృష్ణ, బొల్లు నాగేశ్వరరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఏగులమ్మ గుడి వద్ద పూలే విగ్రహానికి బీసీ సంఘ నాయకులు ఎంప అప్పలరాజు, మదినే నూకరాజు, ఒమ్మిగంగరాజు పూలమాలలు వేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద పూలే చిత్రపటానికి ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, కార్యదర్శులు నివాళులర్పించారు.

తొండంగి: పెరుమాళ్ళపురం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మెహర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. పెరుమాళ్ళపురం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చాట్రాతి సత్యన్నారాయణ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

'భూ సర్వేతో సమగ్ర రికార్డులు'

ప్రత్తిపాడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): భూ రీ సర్వేతో సమగ్ర రికార్డులు అందుబాటులోకి వస్తాయని ప్రత్తిపాడు తహశీల్దార్ ఎం.సూర్యప్రభ చెప్పారు. మండలంలోని ఒమ్మంగి గ్రామంలో భూ రీ సర్వే సందర్భంగా శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ శనివారం ఒమ్మంగి గ్రామంలో భూ రీ సర్వేలో చేపట్టనున్నట్లు, గ్రామాన్ని 22బ్లాకులుగా విభజించి 22 రెవెన్యూ సర్వే బృందాలతో భూ రీ సర్వేలు నిర్వహిస్తారని తెలిపారు. సమావేశంలో మాజీ మండలాధ్యక్షుడు సత్యంశెట్టి సీతారాం, బొప్పన రాజబాబు, సోమరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: గ్రామ సభలో రైతుల సమస్యలు పరిష్కారా దిశగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. శుక్రవారం యర్రవరంలో తహశీల్దార్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో భూరీసర్వేపై రైతులకు అవగాహన నిర్వహించారు. భూ రీసర్వేలో సర్వే నెంబర్ల మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు పలు అంశాలు పరిష్కరిస్తామన్నారు. టీడీపీ నాయకులు బస్సా ప్రసాద్, షైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంఠ పాల్గొన్నారు.

పరిశ్రమలు, వ్యాపారాలకు ప్రోత్సాహం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిక్కిన



ఎలక్ట్రికల్ వాహనాన్ని నడుపుతున్న బిక్కిన

ప్రత్తిపాడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ముద్రరుణాలతో పాటు ఇతర రుణాలు మంజూరు చేస్తూ ఎంతో ప్రోత్సహిస్తున్నారని జిల్లా బీజేపీ అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు పేర్కొన్నారు. ప్రత్తిపాడు నరేంద్రగిరి కొండ సమీపంలో బీజేపీ మండల కార్యదర్శి అడపా కృష్ణార్జున నూతనంగా ఏర్పాటుచేసిన భారత్ ఎలక్ట్రికల్ వాణిజ్య దుకాణాన్ని శుక్రవారం బిక్కిన ప్రారంభించారు. దేశంలో పారిశ్రామిక రంగాన్ని, తయారీ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రధాన మంత్రి చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ సింగిలిదేవ్ సత్తిరాజు, జిల్లా నాయకులు కామర్స్ చిరంజీవి కందా వీరాస్వామి, కొల్లా శ్రీనివాస్, గున్నా బత్తుల రాజబాబు, స్థానిక నాయకులు ఇంటిబాబురావు, సుధారాణి, రామకృష్ణయాదవ్, చింతాకుల రామకృష్ణ, హరేరాం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక, సరస్వతి విగ్రహాల ఏర్పాటు

ప్రత్తిపాడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వినాయక, సరస్వతి దేవతామూర్తుల విగ్రహాలను కూటమి శ్రేణులు ఏర్పాటు చేశారు. పాఠశాల కమిటీచైర్మన్ చిట్రా రాంబాబు ఆధ్వర్యంలో ఈ విగ్రహాలు ఆవిష్కరించారు. సరైన క్రమశిక్షణ, అంకితభావంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని అప్పుడే మెరుగైన సమాజం తయారవుతుందన్నారు. బీజేపీ ఇన్‌చార్జ్ సింగిలిదేవ్ సత్తిరాజు, మాజీ సర్పంచ్‌లు యాళ్ళ విశ్వేశ్వరరావు, మూర వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ వీరబాబు, మదినే దొరబాబు, చెలంకూరి భాను, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వెలుగులకొండలరావు, జెడ్ రాజేంద్ర ఉన్నారు.

గండేపల్లి ఎంపీడీవోకు డీఎల్‌డీవోగా పదోన్నతి

గండేపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): గండేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న నాతి బుజ్జి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీఎల్‌డీవో)గా పదోన్నతి పొందారు. బుజ్జికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఎంపీపీ చలగళ్ల దొరబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆమెకు శుక్రవారం కార్యాలయంలో పలువురు అధికారులు పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు.



డీఎల్‌డీవోగా పదోన్నతి పొందిన నాతి బుజ్జిని అభినందిస్తున్న అధికారులు

పోక్సో చట్టంపై అవగాహన

ఏలేశ్వరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పోక్సో చట్టంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పడాల చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో వైద్య సిబ్బందికి, పిల్లలకు పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీలక్ష్మి మాట్లాడుతూ బాలికలు లైంగిక వేధింపులకు గురికాకుండా తమను తాము రక్షించుకునే విధంగా మోసాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, ఆరోగ్య పరిరక్షకులు తిరగటి వీరన్న, దైవ కృప, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రామాలయానికి శంకుస్థాపన

కిర్లంపూడి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణవరంలో రామాలయం శిథిలావస్థకు చేరడంతో తెలుగు యువత అధికార ప్రతినిధి బొదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో రామాలయం పునఃనిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ తోట రవి, జడ్పీటీసీ తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు చైర్మన్ బస్వా వీరబాబు, చదరం చంటిబాబు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, తూము కుమార్ ఉన్నారు.

దేవాలయం, బస్టాండ్ పునర్నిర్మాణంపై సమావేశం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): స్థానికంగా ఉన్న దేవాలయం, బస్టాండ్, బాత్‌రూమ్స్ హైవే నిర్మాణ పనుల్లో తొలగించారు. శుక్రవారం దేవాలయం, బస్టాండ్ పునర్నిర్మాణం చేయడానికి రాజవొమ్మంగి సీఐ సన్యాసినాయుడు, ఎస్‌ఐ నరసింహమూర్తి, టీడీపీ మండలాధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు సమావేశమయ్యారు. చింతలపూడి చక్రరావు జ్ఞాపకార్థం మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతామని రాజవొమ్మంగికి చెందిన చింతలపూడి వెంకటరమణ తెలిపారు. వెంకటరమణను ఎస్‌ఐ, సీఐ అభినందించారు.

పోలీస్‌స్టేషన్ వద్ద చలివేంద్రం

వై.రామవరం, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): వై.రామవరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో శుక్రవారం సీఆర్‌పీఎఫ్ 42వ బెటాలియన్ పోలీసులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటుచేసినట్టు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామకృష్ణ, సీఆర్‌పీఎఫ్ పోలీసులు ఉన్నారు.



అధికారులు రావాలంటే మావోయిస్టులు ఉండకూడదు

మారుమూల ప్రాంతాల్లో రంపచోడవరం ఓఎస్డీ పర్యటన



మోతుగూడెం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా బొడ్డగండి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బొడ్డగండి, కల్లెపుగొంది, నాగలోవ, అంటిలోవ, రాకోట గ్రామాల్లో రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ అడ హళ్లి పర్యటించారు. ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే అధికారులు రావాలని, అధికారులు రావాలంటే మావోయిస్టులు ఉండకూడదన్నారు. అధికారులు వస్తేనే రోడ్లు, పక్క గృహాలు, నీటిసదుపాయాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని, మావోయిస్టులు రావడం వల్ల అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. మావోయిస్టుల గురించి ఏ సమాచారం ఉన్నా వెంటనే తెలియజేయాలని కోరారు. యువ త బాగా చదువుకుని ఉద్యోగాలు సంపాదిస్తే గిరిజన గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. యువతకు ఎటువంటి సమస్య వచ్చినా జిల్లా పోలీసు యంత్రాంగం అండగా ఉంటుందన్నారు. గ్రామ సమస్యలను పీవో దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం గ్రామ యువతకు వాలీబాల్ కిట్లు, పిల్లలకు పుస్తకాలు, పెన్సిల్ కిట్లు, బిస్కెట్లు, చాక్లెట్లు అందించారు. కార్యక్రమంలో గుర్తేడు ఎస్‌ఐ పార్ధ సారథి, డొంకరాయి ఎస్‌ఐ శివకుమార్ పాల్గొన్నారు.

పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని పూజలు



పూజలు చేస్తున్న తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని జగ్గంపేట మండలం కాట్రావులపల్లిలో జనసేన జగ్గంపేట ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాట్రావులపల్లి జనసేన అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, అడబాల వీరబాబు, శెట్టిపల్లి శ్రీనివాస్, వేణం రాంబాబు, నార్ల దినేష్, సుంకర తారక్, దేవర రాంబాబు, కురుమూళ్ళ రాంబాబు, కాయల మణికంఠ రాజాల శ్రీను తదితరులున్నారు.

ఘనంగా చండీహోమం



హోమ పూర్ణాహుతి గావిస్తున్న పండితులు

అన్నవరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రత్నగిరి క్షేత్రరక్షకిగా పూజలందుకుంటున్న వనదుర్గ ఆలయంలో శుక్రవారం చండీహోమం ఘనంగా జరిగింది. ఉదయం 9గంటలకు పండితులు గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ, సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. 11 గంటలకు పవిత్ర హోమగుండంలో సుగంధ ద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉమారామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

రౌతులపూడి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రౌతులపూడిలో ఉమారామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణ నందు వినాయకుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, చండేశ్వరుడు, నవగ్రహాలు, సూర్యనారాయణమూర్తి విగ్రహాలకు పూజలు నిర్వహించారు. స్వామివార్లను అధికసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ఆవరణ నందు స్వామి అయ్యప్ప జన్మదిన వేడుకలను గుల్లేపపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్పస్వామి మాలాధారణ సభ్యులకు అన్నదానం చేశారు. జడ్పీటీసీ గొల్లు చిన దివాణం, అడిగర్ల రామకృష్ణ, వాసిరెడ్డి భాస్కరరావు, వాసిరెడ్డి కృష్ణ, కన్నయ్య పాల్గొన్నారు.

అధికారులకు సత్కారం

ఏలేశ్వరం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఎన్ఆర్ఈజీఎస్ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పన, పలు అంశాల్లో జిల్లాలో ఏలేశ్వరం నాల్గో స్థానంలో ఉండటం సంతోషమని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. కలెక్టర్ చేతులమీదుగా అవార్డులు అందుకున్న స్థానిక ఎంపీడీవో, ఏపీవోలకు శుక్రవారం ఎంపీపీ శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి సత్కరించారు.

1000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రత్తిపాడు, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ పి.శివప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎక్సైజ్ సిబ్బంది శుక్రవారం కిర్లంపూడి మండలం ఎస్.తిమ్మాపురంలో సారా బట్టీలపై దాడి చేసి 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వసం చేశారు. కిర్లంపూడి మండలంలో 12 మంది పాత నేరస్తులను బైండోవర్ వద్ద తహశీల్దార్ వద్ద హాజరుపరిచారు. దాడుల్లో ఎస్‌ఐ పి.వంశీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పకు పూజలు

కిర్లంపూడి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వేలంక శివాలయంలో అయ్యప్పస్వామి ఆలయంలో దోమాల గంగాధర్ దంపతుల ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు.

మరిడమ్మ జాతర

గండేపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక జాతీయ రహదారి పక్కన వేంచేసిన మరిడమ్మ జాతర శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



Anand CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
DEVI CINEMAS (4 SCREENS) Experience it in 4K Dolby Atmos
KAKINADA
BOOK YOUR TICKETS on district (Paytm) APP
AKKADA AMMAYI IKKADA ABBAYI 11-20AM, 2-20PM, 6-20PM, 9-15PM
COURT (TEL) 11-40AM, 2-40PM, 6-40PM,09-40PM
JACK (U/A) (TEL) 11-30AM, 2-30PM, 6-30PM, 9-30PM
GOOD BAD UGLY 11-45AM, 2-45PM, 6-45PM, 9-45PM
MAD SQUARE (TEL) U/A 11-30AM, 2-30PM, 6-30PM, 9-30PM
GOOD BAD UGLY (TEL) 11-40AM, 2-40PM, 6-40PM, 9-40PM
JACK (TEL) 11-45AM, 2-45PM, 6-45PM,09-45PM